ప్రజాశక్తి
గురువారం 11 జులై 2024 8 పేజీలు
గుంటూరు పల్నాడు





కలెక్టరేట్ల ఎదుట కోర్కెల గొంతుక

- ధర్నాలకు తరలివచ్చిన స్కీమ్ వర్కర్లు, ఇతర రంగాల కార్మికులు
- కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలని నాయకుల డిమాండ్
- ప్రభుత్వ హామీలను నెరవేర్చాలని, రాజకీయ వేధింపులు మానుకోకుంటే ఉద్యమం తప్పదని హెచ్చరిక



గుంటూరు కలెక్టరేట్ ఎదుట ధర్నాలో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.సుబ్బరావమ్మ



పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో ప్రదర్శన

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా

కార్మికుల సమస్యల పరిష్కారానికి సిఐటియు పిలుపు మేరకు జాతీయ కోర్కెల దినంలో భాగంగా బుధవారం గుంటూరు, పల్నాడు కలెక్టరేట్‌ల ఎదుట స్కీమ్ వర్కర్లు, ఇతర రంగాల కార్మికులు ధర్నా చేపట్టారు. ధర్నాలో అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు, ఇతర స్కీమ్ వర్కర్లు, ముఠా కార్మికులు, రవాణా రంగ కార్మికులు, మెడికల్ రిప్రజెంటేటివ్‌లు, భవన నిర్మాణ కార్మికులు, మున్సిపల్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గుంటూరులో సిఐటియు నగర పశ్చిమ కమిటీ అధ్యక్షులు బి.సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ధర్నాలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.సుబ్బరావమ్మ మాట్లాడుతూ గత పదేళ్లుగా కేంద్రంలోని బిజెపి, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అనుసరించాయన్నారు. దీంతో బిజెపికి ఈ ఎన్నికల్లో చావు తప్పి కన్నులొట్టపోయినట్లు ఓట్లు, సీట్లు గణనీయంగా తగ్గాయన్నారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన ఎన్‌డిఎ పాత విధానాలనే అనుసరిస్తోందని విమర్శించారు. ప్రజల తీర్పును అనుసరించి కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడకపోతే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. పాలన ప్రారంభంలోనే ప్రజలు, కార్మికులు ఈ విధానాలకు వ్యతిరేకంగా నిరసన తెలపాలని కోరారు. కనీస వేతనం రూ.26 వేలు తగ్గకుండా చెల్లించాలని డిమాండ్ చేశారు. వివిధ ప్రభుత్వ

▶ 2లో

పిన్నెల్లి బెయిల్ పిటిషన్‌లపై ముగిసిన వాదనలు

18న తీర్పు

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

పల్నాడు జిల్లా రెంటచింతల మండలం పాల్వాయిగేటు పోలింగ్ కేంద్రంలో ఈవీఎం ధ్వంసం, కారంపూడి సిఐ నారాయణస్వామిపై దాడి సంఘటనలపై దాఖలైన కేసుల్లో ప్రస్తుతం నెల్లూరు జైలులో రిమాండ్‌లో ఉన్న మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్‌లపై బుధవారం ఇరుపక్షాల వాదనలు ముగిశాయి. గురజాల అదనపు జిల్లా కోర్టు ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్న గుంటూరు నాల్గవ అదనపు జిల్లాకోర్టు జడ్జి రుద్రపాటి శరత్‌బాబు వద్ద బుధవారం మధ్యాహ్నం ఇరుపక్షాల వాదనలు పూర్తయ్యాయి. తీర్పును వెలువరించేందుకు ఈనెల 18కి వాయిదా వేశారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తరపున మాజీ ఏపీపీ, జగన్ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన సిట్ స్పెషల్ లీగల్ అడ్వైజర్‌గా పనిచేసిన ఇనకొల్లు వెంకటేశ్వర్లు వాదనలు వినిపించారు. ముఖ్యంగా పాల్వాయిగేటు పోలింగ్ కేంద్రంలో మే 13న ఇవిఎంను పగులగొట్టి సంఘటన నుండి ఓట్ల లెక్కింపు తేదీ 23 వరకు ఈ కేసుల్లో స్తబ్దుగా వ్యవహరించిన పోలీసుల తీరును ఆయన ఎత్తిచూపారు. తొలుత ఎఫ్‌ఐఆర్‌లో లేకపోయినా తర్వాత రామకృష్ణారెడ్డిని దురుద్దేశపూర్వకంగా నిందితుడిగా చేర్చారని వాదించారు. సాక్షుల విచారణ లోపాలను ఎత్తిచూపారు. సీఐ నారాయణస్వామిపై దాడి జరిగివుంటే ఆయన పోలీసు అధికారిగా ఉండి వెంటనే మెడికో లీగల్ కేసుగా ఎందుకు నమోదు చేయించలేదని ఆయనకు తగిలిన గాయంపై కూడా పోలీసులు అసత్యాలు చెబుతున్నారని వాదించారు. రామకృష్ణారెడ్డిపై నమోదైన కేసుల్లో ఒక్కటి మాత్రమే నాన్‌బెయిలబుల్ కేసని మిగిలినవన్నీ బెయిల్‌కు అర్హమైన కేసులే అని పేర్కొంటూ షరతులతో కూడిన బెయిల్ అయినా మంజూరు చేయాలని కోరారు. ఎన్నికల సమయంలో జరిగిన చిన్నచిన్న కేసులతోనే రామకృష్ణారెడ్డిపై పోలీసులు రౌడీషీట్ తెరిచారని కోర్టు దృష్టికి తీసుకురాగా ఆరౌడీషీట్ రద్దుకు హైకోర్టుకు వెళ్లవచ్చు కదా అని న్యాయమూర్తి సూచించారు.

ప్రాసిక్యూషన్ తరపున ఈ కేసుల్లో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులైన హైకోర్టు న్యాయవాది అశ్వినికుమార్ వాదనలు

▶ 2లో

డెల్టా రైతుల్లో ఆశల చిగురు

- ప్రకాశం బ్యారేజి నుంచి కాల్వలకు గోదావరి జలాలు
- నీటిని విడుదల చేసిన మంత్రి రామానాయుడు
- సాగర్ ఆయకట్టులో కొనసాగుతున్న అనిశ్చితి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి



నీటి విడుదలకు స్విచ్ ఆన్ చేస్తున్న మంత్రి నిమ్మల రామానాడు, ప్రకాశం బ్యారేజీ నుండి వస్తున్న నీరు

గుంటూరు, పల్నాడు జిల్లాలో ఖరీఫ్ సాగు మందగమనంగా కొనసాగుతోంది. ఎగువ నుంచి నాగార్జున సాగర్, పులిచింతలకు నీరు రాకపోవడంతో ఈ ఏడాది నాగార్జున సాగర్ ఆయకట్టు పరిధిలో వరిసాగుపై సందిగ్ధత నెలకొంది. జిల్లాలో డెల్టాలో వరి సాగుకు అవకాశాలు మెరుగుపడ్డాయి. బుధవారం రాష్ట్రమంత్రులు నిమ్మలరామానాయుడు పశ్చిమ డెల్టాకు గోదావరి జలాలను విడుదల చేశారు. గోదావరిలో వరద తీవ్రత పెరగడంతో పట్టిసీమ నుంచి ప్రకాశం బ్యారేజీకి గోదావరి జలాలు రావడంతో డెల్టాలో తాగు, సాగునీటి ఎద్దడి తీరింది. పశ్చిమ డెల్టాకు 500 క్యూసెక్కులు, గుంటూరు ఛానల్‌కు 100 క్యూసెక్కులను విడుదల చేశారు. ఈ పరిమాణాన్ని క్రమంగా పెంచుతామని అధికారులు తెలిపారు. అంతేకాకుండా పశ్చిమ డెల్టాలోని ఎక్కువ మండలాల్లో గత నెలలో అవసరానికి మించి వర్షం కురిసింది. దీంతో డెల్టాలో వరి సాగుకు రైతులు సమాయత్తం అవుతున్నారు. ప్రస్తుతం కొన్ని ప్రాంతాల్లో నారుమళ్లు ప్రారంభం కాగా మరికొన్ని ప్రాంతాల్లో

▶ 2లో

వలసొచ్చిన యువ కార్మికుడు మృతి

ప్రజాశక్తి - నకరికల్లు



పొట్టచేతపట్టుకుని రాష్ట్రాలకు రాష్ట్రాలు దాటి వచ్చిన యువ వలస కార్మికుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన మండలంలోని చల్లగుండ్లలో గురువారం చోటుచేసుంది. పోలీసుల వివరాల ప్రకారం.. బీహార్‌లోని బైశాలి జిల్లా సద్గపూర్‌కు చెందిన మహమ్మద్ దిల్‌షేర్ కొన్నేళ్ల కిందట చల్లగుండ్లలోని సున్నపు బట్టీల వద్ద, త్రిపురాపురం, నకరికల్లు

▶ 2లో

ఎంటిఎంసి కమిషనర్‌గా అలీమ్ బాషా నియామకం

ప్రజాశక్తి - మంగళగిరి



మంగళగిరి తాడేపల్లి నగరపాల సంస్థ కమిషనర్‌గా అలీమ్ భాషను నియమించారు. ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అనిల్ కుమార్ సింగల్ ఆదేశాలు బుధవారం రాత్రి జారీ చేశారు. డిప్యూటీ కమిషనర్‌గా శ్రీకాంత్ ను నియమించారు. ఇప్పటివరకు కమిషనర్‌గా పనిచేసిన నిర్మల్ కుమార్ డిప్యూటేషన్ పై బాపట్ల కమిషనర్‌గా బదిలీ ఉత్తర్వులు జారీచేశారు. డిప్యూటీ కమిషనర్ శివారెడ్డిని సిడిఎంఎ లో రిపోర్ట్ చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు.

గుజ్జనగుండ్ల పార్కును అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే మాధవి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు నగర వాసులకు ఆహ్లాదాన్ని పంచే పార్కులను పరిశుభ్రంగా ఉంచి అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవి అధికారులను ఆదేశించారు. బుధవారం పార్కును పరిశీలించి పార్కు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పార్కులో కొన్ని సమస్యలను ఎమ్మెల్యే గళ్ళా మాధవి దృష్టికి తీసుకొనివచ్చారు. ప్రధానముగా పార్కులో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఉండటం వలన అది ప్రమాదకరంగా ఉన్నదని, దానిని పార్కు బయట ఏర్పాటు చేయించాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవిని కోరారు. ఈ విషయం పై గళ్ళా మాధవి స్పందిస్తూ... ఈ సమస్యను విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హామీనిచ్చారు.

వలసొచ్చిన యువ కార్మికుడు మృతి

(మొదటి పేజీ తరువాయి)

అడ్డరోడ్డు వద్ద మూడు టైరుపంచర్ షాపులను పెట్టారు. చల్లగుండ్లలోని షాపులో పని చేసేందుకు అతని గ్రామానికే చెందిన నీరజ్ (17) కొద్ది నెలల కింద వచ్చాడు. నీరజ్ షాపులోనే నివాసం ఉంటున్నాడు. షాపు ఓనర్ అయిన దిల్‌షేర్ రెండు నెలల కిందట బీహార్‌కు వెళ్తూ షాపు నిర్వహణ బాధ్యతను తన సోదరుడైన మహమ్మద్ అలీకి అప్పజెప్పారు. ఈ క్రమంలో గురువారం ఉదయం అలీ త్రిపురాపురం షాపు వద్ద ఉండి మృతుడు నీరజ్‌కు ఫోన్ చేశారు. ఎంతసేపటికీ స్పందన లేకపోవడంతో రాత్రి ఏడు గంటలకు చల్లగుండ్లలోని షాపు వద్దకు వచ్చారు. షట్టర్ వేసి ఉండడంతో ఎత్తి చూడగా షాపులోని దూలానికి టవల్‌తో నీరజ్ ఉరేసుకుని ఉన్నాడు. దీంతో పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలిని ఎస్ఐ నాగేంద్రరావు పరిశీలించి కేసు నమోదు చేశారు. సమాచారాన్ని మృతుని బంధువులకు అందించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నరసరావుపేట ఏరియా వైద్యశాలకు తరలించారు.

పిన్నెల్లి బెయిల్ పిటిషన్‌లపై ముగిసిన వాదనలు

(మొదటి పేజీ తరువాయి)

వినిపించారు. పోలీసు అధికారులు ఎన్నికల తేదీన జరిగిన హింసలో కొంతకాలం స్తబ్దుగా వ్యవహరించిన మాట వాస్తవమే అని, అయితే పాల్వాయిగేటు పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ యంత్రాలను రామకృష్ణారెడ్డి పగలగొట్టడం ఎలక్షన్ కమిషన్ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలలో స్పష్టంగా రికార్డు అయిందని, దీనిని మీడియా ద్వారా అందరూ చూశారని చెప్పారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని పోలీసు అధికారిపై దాడిచేయటం తీవ్రమైన చర్యగా అభివర్ణించారు. పోలీసుల దర్యాప్తునకు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఏమాత్రమూ సహకరించడం లేదని, ఎన్నికల రోజు తాను పాల్వాయిగేటు పోలింగ్ బూత్ వద్దకే వెళ్లలేదని అసత్యాలు చెబుతున్నారని పేర్కొంటూ దర్యాప్తు అధికారులు రామకృష్ణారెడ్డిని విచారించే సమయంలో రికార్డు చేసిన ప్రశ్నావళి, అతను ఇచ్చిన సమాధానాలను కోర్టుకు సమర్పించారు. ఈ కేసులో మరికొంతమంది నిందితులు తప్పించుకుని తిరుగుతున్నారని వారినీ అరెస్టు చేయాల్సి ఉందని కోర్టు దృష్టికి తీసుకువెళ్లారు. రామకృష్ణారెడ్డికి బెయిల్ మంజూరు చేస్తే దర్యాప్తునకు అవరోధం కలిగిస్తారని, సాక్షులను ప్రభావితం చేస్తారని చెబుతూ బెయిల్ పిటిషన్లను కొట్టివేయాల్సిందిగా కోరారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి ఈ బెయిల్ పిటిషన్లపై తీర్పు వెలువరించేందుకుగాను ఈ నెల 18కి వాయిదా వేశారు. ఈ కేసుల్లో దర్యాప్తు చేస్తున్న డిఎస్‌పి వై.శ్రీనివా సరావు, సిఐ ఆళహరి శ్రీనివాసరావు కోర్టుకు హాజరయ్యారు.

అభివృద్ధికి సలహాలతోపాటు తోడ్పాటునివ్వండి

సిఎం చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే అరవిందబాబు



ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : నరసరావుపేట నియోజకవర్గ అభివృద్ధికి సలహాలు, సూచనలతోపాటు తోడ్పాటునివ్వాలని సిఎం చంద్రబాబును ఎమ్మెల్యే డాక్టర్ చదరవాడ అరవిందబాబు కోరారు. చంద్రబాబును సచివాలయంలో బుధవారం కలిసిన ఎమ్మెల్యే.. నియోజకవర్గాన్ని అభివృద్ధికి దిక్సూచిగా మార్చాలని తన ఆలోచనలు సిఎంకు వివరించారు. అనంతరం మంత్రులు డోలా బాలవీరాంజనేయస్వామి, నిమ్మల రామానా యుడిని కలిశారు. నియోజకవర్గంలో సాగునీటి కాల్వల్లో పూడిక పేరుకుపోవడంతో ఎదురవుతున్న ఇబ్బందుల్ని తెలిపారు. తక్షణమే పూడిక తొలగించే పనులు చేపట్టాలని కోరారు. వ్యవసాయాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహించాలంటే ముందు సాగునీటి రంగాన్ని ప్రక్షాళన చేయాలన్నారు.



జీవో 117ను రద్దు చేయాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయాలని యుటిఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షుడు పి.ప్రేమ్‌కుమార్ కోరారు. రొంపిచర్ల మండలంలోని సంతగుడిపాడు, రొంపిచర్ల, వి.రెడ్డిపాలెం, బుచ్చిపాపన్నపాలెం జెడ్‌పి పాఠశాలల్లో బుధవారం యుటిఎఫ్ సభ్యత్వ నమోదు చేపట్టారు. ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు జిఓ నెం. 117 ను తక్షణమే రద్దు చేయాలన్నారు. గత ప్రభుత్వం అమలు పరిచిన జిఓ నెం. 117 వలన ప్రాథమిక పాఠశాలల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని, కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానాన్ని బిజెపి పాలిత రాష్ట్రాలు సైతం వ్యతిరేకిస్తే ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వం ఆఘమేఘాల మీద అమలు చేయడం విద్యా వ్యవస్థకు నష్టం కలిగిందని చెప్పారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి టి.వెంకటేశ్వర్లు, మండల అధ్యక్ష, కార్యదర్శులు కార్మెల్ మేరీ, మల్లికా బేగం, నాయకులు రామాంజనేయులు, ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

డెల్టా రైతుల్లో ఆశల చిగురు

(మొదటి పేజీ తరువాయి)

వెదపద్ధతిలోసాగు ప్రారంభమైంది.

డెల్టాలో 1.64 లక్షల ఎకరాలలోవరి సాగు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు కేవలం 7600 ఎకరాల్లో వరిసాగు జరిగింది. రానున్న10 రోజుల్లో నారుమళ్లు ఊపందుకుంటాయని చెబుతున్నారు. జిల్లాలో 67 వేల ఎకరాల్లో పత్తి సాగు అవుతుందని అంచనా వేయగా 12,500 ఎకరాల్లో సాగు చేశారు. ఇతర పంటలు మరో వెయ్యి ఎకరాల్లో సాగు చేశారు. మిర్చి సాగు ఇంకా ప్రారంభం కాలేదు. పల్నాడు జిల్లాలో 1.06 లక్షల ఎకరాల్లో వరి సాగవుతుందని అంచనా వేయగా ఇప్పటి వరకు వరి సాగుకు అనుకూలమైన పరిస్థితులు లేవు. జిల్లాలో పత్తి 2.65 వేల ఎకరాల్లో సాగు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు కేవలం 28 వేల ఎకరాల్లో సాగు చేశారు. ఇతర పంటలు మరో 2500 ఎకరాల్లో వేశారు.

ప్రస్తుతం కర్నాటక, మహరాష్ట్రలో కురుస్తున్న వర్షాలతో ఎగువ ప్రాంతాల్లోని జలాశయాలు నిండుతున్నాయని, త్వరలో శ్రీశైలానికి నీటి ప్రవాహం వస్తుందని క్రమంగా సాగర్‌కు కూడా వరదనీరు వస్తే వచ్చేనెల ఒకటి కల్లా వరిసాగుపై ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటుందని అధికారులు భావిస్తున్నారు. గుంటూరు జిల్లాలో జూన్ నెలలో మొత్తం 97.1 మిల్లీ మీటర్ల వర్ష పాతం నమోదు కావాల్సి ఉండగా 30వ తేదీ వరకు 160.5 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. జులైలో 164.9 మిల్లీ మీటర్లకు గాను ఇప్పటివరకు 20.4 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు అయింది. అలాగే పల్నాడు జిల్లాలో జూన్‌నెలలో 80.9 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా నెల మొత్తం మీద 102.9 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. గతనెల కంటే ఈ నెలలో మొదటి పది రోజుల్లో వర్షం తక్కువగానే కురిసింది. అంతేగాకుండా ఎండల తీవ్రత ఇంకా తగ్గలేదు. జులైలో 140 మిల్లీ మీటర్లు వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా బుధవారం వరకు 22.3 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. అల్పపీడన ప్రభావంతో ఈ వారంలో గుంటూరు, పల్నాడు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనావేసినా జల్లులు తప్ప భారీ వర్షం కురిసిన పరిస్థితి లేదు.

హెల్మెట్‌లతో ప్రమాదాల నివారణ

న్యాయమూర్తి శ్రీనివాస్‌కళ్యాణ్

ప్రజాశక్తి - మాచర్ల

రహదారి ప్రమాదాలను నివారించేందుకు వాహనదా రులు హెల్మేట్ తప్పనిసరిగా ధరించాలని స్థానిక కోర్టు న్యాయమూర్తి శ్రీనివాస్ కళ్యాణ్ వివరించారు. కోర్టు ఆవరణ నుండి పట్టణ పురవీధులలో న్యాయవాదులు, రవాణ శాఖ, పోలీసు శాఖ అధికారులతో కలిసి ఆయన హెల్మేట్ ధరించి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి శ్రీనివాస్‌కళ్యాణ్ మాట్లాడుతూ వాహనాలపై ప్రయాణించే వారు భద్రతాపరమైన జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాలను నివారించవచ్చునని వివరించారు. వాహనాలు నడిపే వారు తమ ఇళ్ళ వద్ద ఉన్న కుటుంబ సభ్యులను గుర్తుంచుకోవాలన్నారు. సుప్రీమ్‌కోర్టు ఆదేశాల ప్రకారం పట్టణ ప్రాంతాలలో హెల్మేట్ లేకపోయినా, పట్టణ శివారు నుండి హైవేలపైకి, ప్రధాన రహదారులపైకి వచ్చేటప్పుడు హెల్మేట్‌ని తప్పని సరిగా ధరించాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు, పోలీసు, రహణ శాఖ అధికారులు పాల్గొన్నారు.

మహిళలకోసం మెడికల్ క్యాంప్‌లు నిర్వహించాలి

రోటరి క్లబ్ గవర్నర్ కె శరత్‌చౌదరి

ప్రజాశక్తి - మాచర్ల

మహిళలకు మేలు చేసే హెల్త్ క్యాంప్‌లు నిర్వహించాలని మాచర్ల రోటరి క్లబ్ నూతన కార్యవర్గానికి రోటరి క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కె శరత్‌చౌదరి సూచించారు. మాచర్ల పట్టణంలో మాచర్ల రోటరి క్లబ్ నూతన అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి కొండవీడి క్రిష్ణకుమారి, నిమ్మగడ్డ సురేఖ, అన్నపురెడ్డి లక్ష్మీలచే పదవి ప్రమాణం చేయించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కె శరత్‌చౌదరి మాట్లాడుతూ నూతన కార్యవర్గం అందరు మహిళలే కనుక, వారు మహిళల కోసం టైలరింగ్ శిక్షణ, మహిళలు ఇబ్బంది పడే పలు ఆరోగ్య సమస్యలపై నిర్ధారణ పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. మరో ముఖ్యఅతిథి డాక్టరు బివి రంగారావు మాట్లాడుతూ మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ఆపరేషన్ థియేటర్ ఆధునీకరణ, కరోనా పేషంట్లకు అందించిన సహకారాన్ని గుర్తు చేసి వారి సేవలను కోనియాడారు. కెసిపి జనరల్ మేనేజర్ వి వెంకటరమణ మాట్లాడుతూ రోటరి క్లబ్‌కి, మాచర్ల ప్రాంత ప్రజలకు ఎల్లప్పుడు తమ సహాయ సహకారాలను అందిస్తామని వివరించారు. పిడిజి తాళ్ళ రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ భారత్ పోలియో రహిత దేశంగా ఉండటానికి రోటరి క్లబ్ సేవలే ప్రధాన కారణమని తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ ఎం సుమిత్రకుమార్, రోటరి క్లబ్ ప్రతినిధులు చిన్ని సత్యనారాయణ, పఠాన్ నాగూర్‌వలి, డాక్టరు రామకోటయ్య, ప్రముఖ ఆడిటర్ షేక్ మస్తాన్‌వలి, తిర్లిక శ్రీనివాసరావు, జి రామమూర్తి, జెవికెఎస్ ప్రసాద్, పోలూరి శ్రీనివాసరావు, కర్నాటి వాసు, పందిరి నరసింహరావు, ఆలేటి కోటి, తుమ్మల సత్యప్రసాద్, కల్పనాదేవి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ల ఎదుట కోర్కెల గొంతుక

(మొదటి పేజీ తరువాయి)

స్కీమ్స్‌లో పనిచేస్తున్న ఆశా, అంగన్‌వాడీ వంటి స్కీం వర్కర్లకు సంక్షేమ చట్టాలైన ప్రావిడెంట్ ఫండ్, ఇఎస్ఐ, గ్రాట్యుటీ, పెన్షన్ సౌకర్యాలు అమలు చేయాలని, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ముఠా కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టం తేవాలని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె.నళినీకాంత్ మాట్లాడుతూ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ కార్మికుల మెడకు ఉరితాడు లాంటి జీవో నంబర్ 1 చాలదన్నట్లు, కేంద్రం జిఒ 6 తీసుకొచ్చి డ్రైవర్ల చిన్నపాటి పొరపాట్లకు ఏళ్ల తరబడి జైలుశిక్షలు, లక్షలాది రూపాయలు జరిమానాలు విధించే విధివిధానాలు రూపొందించటం దారుణమని మండిపడ్డారు. ధర్నాలో సిఐటియు తూర్పు, పశ్చిమ కమిటీల ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, బి.ముత్యాలరావు, మెడికల్ రిప్స్ యూనియన్ నాయకులు ఎమ్‌డి సలీం, ఆర్టీసీ రిటైర్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర నాయకులు కె.గంగాధర్, ఎల్ఐసి ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు రాజేంద్రప్రసాద్, అంగన్వాడీ యూనియన్ నగరనాయకులు పి.రాధ, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి ఎస్.కె కాసింవలి మాట్లాడారు. వివిధ సంఘాల నాయకులు పి.దీప్తి మనోజ, కె.చిన్న వెంకాయమ్మ, దీవెనరావు, మస్తాన్‌వలి, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని మున్సిపల్ కార్యాలయం నుండి కలెక్టరేట్ వరకు మండుటెండలో నిరసన ప్రదర్శన చేశారు. అనంతరం ధర్నా చేసి డిఆర్ఒ వినాయకంకు వినతిపత్రం ఇచ్చారు. తొలుత సిఐటియు నాయకులు సిలార్ మసూద్ అధ్యక్షతన నిర్వహించిన ధర్నాలో సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ తెలంగాణలో కంటే అదనంగా జీతాలిస్తామని మాజీ సిఎం జగన్ మోసం చేశారని, దీనికి వ్యతిరేకంగా అంగన్వాడీలు 42 రోజులపాటు చేసిన సమ్మె చేయగా శిబిరాలను టిడిపి నాయకులు సందర్శించి మద్దతిచ్చారని, తాము అధికారంలోకి వస్తే సమస్యలను పరిష్కరిస్తామని హామీలిచ్చారని గుర్తు చేశారు. అయితే అందుకు భిన్నంగా ఇప్పుడు రాజకీయ వేధింపులు, దాడులకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటిని పోరాటాలతో అడ్డుకుంటామని స్పష్టం చేశారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.మల్లేశ్వరి మాట్లాడుతూ గౌరవ వేతనంతో విశేష సేవలందిస్తున్న స్కీం వర్కర్లను వేధించడం తగదన్నారు. పెండింగ్ బకాయిలు, టిఎ, డిఎలు విడుదల చేయాలని కోరారు. మాతా శిశు మరణాలు తగ్గించడానికి అంగన్వాడీలు అందిస్తున్న సేవలు కారణమనే వాస్తవాన్ని గుర్తించాలన్నారు. నాణ్యమైన పోషకాహార పదార్థాలు ఇవ్వాలని, రాజకీయ జోక్యం లేకుండా ప్రమోషన్లు కల్పించాలని, ఖాళీలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివకుమారి మాట్లాడుతూ ఇటీవల అధికారంలోకి వచ్చిన నూతన ప్రభుత్వం కనీసం ప్రమాణ స్వీకారం కాకముందే గ్రామ స్థాయి నాయకులు స్కీం వర్కర్లపై వేధింపులు మొదలయ్యాయని, వీటిని సహించబోమని, ఉద్యమిస్తామని హెచ్చరించారు. ధర్నాకు సంఘీభావంగా కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి వై.రాధాకృష్ణ మాట్లాడుతూ అంగన్వాడీలకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ, ఇవ్వాలని, పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ధర్నాలో వివిధ సంఘాల నాయకులు కె.హనుమంతరెడ్డి, కె.రోశయ్య, పి.వెంకటేశ్వర్లు, ఎ.సాల్మన్, ఎ.లక్ష్మీ ప్రసన్న, ఎస్.వెంకటేశ్వరరాజు, అధిక సంఖ్యలో స్కీమ్ వర్కర్లు, ఇతర కార్మికులు పాల్గొన్నారు.



పల్నాడు జిల్లాలో వినతి పత్రం ఇస్తున్న నాయకులు

రోడ్డు ప్రమాదంలో వ్యవసాయ కూలీ మృతి

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల మండలం, రాయవరం గ్రామానికి చెందిన వ్యవసాయ కూలి దొంతగాని శ్రీనివాసరావు (42) రోడ్డు ప్రమాదంలో బుధవారం తెల్లవారు జామున మృతి చెందారు. పట్టణ శివారు ప్రాంతంలోని చెన్నకేశవనగర్ కాలనీ సమీపంలో రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకోని పోయింది. దీంతో శ్రీనివాసరావు సంఘటన స్థలంలో మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు ఆడపిల్లలు, ఒక మగపిల్లవాడు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జగ్గయ్యపేట ఘటనలో మరో కార్మికుడు మృతి

ప్రజాశక్తి-తాడేపల్లి

నాలుగు రోజుల క్రితం జగ్గయ్యపేట అల్ట్రాటెక్ సిమెంటు ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాదంలో గాయపడి మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతన్న బూదవాడ గ్రామానికి చెందిన బాణావతు స్వామి (28) బుధవారం మృతిచెందాడు. దీంతో ఇప్పటి వరకు ఇద్దరు కార్మికులు మృతిచెందారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

మహారాజశ్రీ మంగళగిరి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

A.S. No. 4 / 2022

బిట్వీన్
1. వేమూరి మరియమ్మ
2. ఈపూరి శ్యామల లక్ష్మి .... అప్పిలెంట్లు

వర్సెస్

వేమూరి రమేష్ బాబు ..... రెస్పాండెంట్

టు (రెస్పాండెంట్)

వేమూరి రమేష్ బాబు, తండ్రి : (లేటు) ఏలియా, నివాసం: హరిజనవాడ, మందడం గ్రామం, తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా.

పై నెంబరు అప్పి లెంట్లు అప్పీల్ దావా పరిహారం కోరి అప్పీల్ దావా దాఖలు చేసి యున్నారు. శ్రీ కోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను మీరు తీసుకొనక నిరాకరించినందున శ్రీ కోర్ట్ వారి ఉత్తర్వుల మేరకు ఈ ప్రకటన ద్వారా నోటీసు ఈ అప్పీల్ దావా లో రెస్పాండెంట్ కు జారీ చేయడం అయినది. కావున మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తేదీ. 23.07.2024న ఉదయం గం.10.30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని ప్లీడర్ గారి ద్వారా గాని హాజరై తెలుపు కోవలెను . లేని యెడల మీకు పరోక్షమున తీర్మానం చేయబడును నని తెలియ జేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేదీ : 23.07.2024

మంగళగిరి

తేదీ : 10.07.2024.

ఇట్లు
కుప్పా శ్రీరామమూర్తి
వనమా రవిబాబు,
అడ్వకేట్స్, మంగళగిరి
సెల్ నెం. 98481 65946.

మహారాజశ్రీ నరసరావుపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

E.P. No.12/2024 in O.S.556/2022

బిట్వీన్:

పేర్ల హరిత, W/o. చేవూరి కిషోర్ కుమార్, Dr.no.18-1-24, గుంటూరు రోడ్, నరసరావుపేట. ..... పిటిషనర్/D.Hr.

And

వక్కలగడ్డ తనుజ్ కుమార్, S/o. వెంకట సుబ్బారావు, R/o. అజంత క్లేవ్స్, ఫ్లాట్ No.204, శారదాంబ థియేటర్ పక్కన ప్రకాష్ నగర్, నరసరావుపేట రెస్పాన్డెంట్ /J.Dr.

సదరు పై నెంబర్ అమలు పిటిషన్లో పిటిషనర్‌కి మీరు O.S.556/2022 లోని జడ్జిమెంట్ & డిక్రీ ప్రకారం డబ్బు చెల్లించాల్సి ఉనందున, పై నెంబర్ పిటిషన్ దాఖలు చేసి, సదరు పిటిషన్ లో మీకు శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం పిటిషనర్ నోటీస్లు పంపినను, ఈ పిటిషన్ విషయం మీకు తెలిసి కూడా మీరు నోటీస్లు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున, శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ఈ పేపర్ పబ్లికేషన్ నోటీస్ ద్వారా తెలియపరుచునది ఏమనగా, పై శ్రీ కోర్టు వారి ఎదుట మీరు ది.02/08/2024 ఉదయం10.30 గం॥ లకు హాజర్రై, మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించ బడును.

ఇట్లు
గుండా రాజేష్ కుమార్
పిటిషనర్ తరుపు న్యాయవాది
నరసరావుపేట, సెల్ 9294457244.

COURT NOTICE
IN THE COURT OF THE HONBLE IVTH ADDITIONAL CIVIL JUDGE (SENIOR DIVISION) GUNTUR
I.A. No.1/2024 in O.S. NO: 179/2022

Between:

మాదాల సునీత ... పిటీషనర్ /వాది

మరియు

నాగినేని రమేష్ తండ్రి సాంబశివరావు, డోరు నెం. 5-31, దోసపాలెం, పెదపలకలూరు గ్రామం, గుంటూరు మండలం, గుంటూరు జిల్లా. ...... రెస్పాండెంట్/ ప్రతివాది

పై నెంబరు దావా ది. 10-05-2023 తేదీన ప్రిలిమినరీ డిక్రీ కాబడిన దరిమిలా వాది సదరు దావాలో ఫైనల్ డిక్రీ నిమిత్తం I.A.NO:1/2024 దాఖలు చేయగా, సదరు పిటీషన్లో రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా సమన్లు పంపించిననూ మీరు తీసుకొనక కాలయాపన చేసినందున, శ్రీ కోర్టు వారు మీకు సబ్‌స్టిట్యూట్ సర్వీసు ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డర్ వేయగా, సదరు ఆర్డర్ ప్రకారం మీరు ది. 13-08-2024 ఉదయం 10.30 గం॥లకు పై తెల్పిన కోర్టునకు మీరు స్వయంగా గానీ, మీ అడ్వకేటు ద్వారా గానీ, హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు విచారించి, తీర్మానించబడునని తెలియ పరచడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

వాయిదా తేది. 13-08-2024

వి.చంద్రహాస్,
షేక్ రహంతుల్లా
పిటీషనరు/వాది తరపు అడ్వకేట్స్
బ్రాడీపేట, గుంటూరు.
సెల్ నెం. 98492 38958, 97054 51502

పబ్లిక్ నోటీసు
మహారాజశ్రీ తెనాలి అడిషనల్ సివిల్‌జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
క్రెడిటార్ ఐ.పి. నెం. 3/2024

బిట్వీన్ :

1) కందుల సౌజన్య 2) గుమ్మా రాజ్యలక్ష్మి 3) చింకా వెంకట గంగాధరరావు, 4) పొట్టిపాటి అంజనిదేవి .... పిటీషనర్లు

మరియు

1) గంపల శివ నాగ కోటేశ్వరరావు 2) గంపల షిర్డీ రాధాకృష్ణ, 3) కంచప అంజనీదేవి ... రెస్పాండెంట్లు

పై నెంబరులోని పిటీషనర్లు, రెస్పాండెంట్లపై పై నెంబరు క్రెడిటార్ ఐ.పి. నెం.3/2024ను ది. 10-8-2023 విక్రయ దస్తావేజు నెం. 2704/2023 ను 1, 2 రెస్పాండెంట్లు, 3వ రెస్పాండెంటు పేర వ్రాసిన దస్తావేజు చెల్లనేరదని అది కేవలం కొల్యాజను శ్యామ్ నామినల్‌గా వ్రాసుకొనిన దస్తావేజు గనుక షెడ్యూల్ దాఖలా పొలంను గురించి రద్దు చేయమని పై క్రెడిటార్ ఐ.పి. దాఖలు చేసినారు. కనుక ఎవరికైననూ ఆక్షేపణలు ఉన్న యెడల ది. 26-7-2024వ తేదీన ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట స్వయంగా గానీ, లేక అడ్వకేటు గారి ద్వారా గానీ మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించ బడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

వాయిదాతేది : 26-7-2024

ఇట్లు
జె.శివరామకుమార్,
పిటీషనర్లు తరపు అడ్వకేటు,
తెనాలి.

మహారాజశ్రీ తెనాలి అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
I.P. 15/2022

బిట్వీన్ :

Kolipakula Srinivas .... పిటీషనర్

ఎదిరి

Pankaj Kumar Pavan Kumar and others .... రెస్పాండెంట్స్

To,

R4 : Chennareddy, C/o Fire wood Work shop, Burripalem Road, Tenali.

R10 : Juturi Srinivasa Rao, C/o Sri Janasree, Beauty Parlour, Morrispet, Tenali Varikuti Venkata Sivagopi

పై నెంబరులో పిటీషనర్ సదరు కోర్టులో ఇన్‌సాల్వెంట్ పిటీషన్‌ను దాఖలు చేసియున్నందున మీ హాజరు నిమిత్తం ది. 25-7-2024 తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించ బడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదాతేది: 25-7-2024

వరికూటి వెంకట శివగోపి,
పిటీషనర్ తరపు అడ్వకేట్,
తెనాలి. సెల్ : 8096870310

దావా నోటీసు
ఒంగోలు మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
OS NO : 415/2023

షేక్ షహనాజ్ ముస్రత్ ...వాది

వర్సెస్

షేక్ రోషన్ జమీర్ జానీభాషా ... ప్రతివాది

To

షేక్ రోషన్ జామీర్ జానీ భాషా, S/o జిలాని, ట్రావెల్స్ బిజినెస్, డోర్ నెం.31-804, శృంగారపువనం, వినుకొండ, పల్నాడు జిల్లా.

పై తెలిపిన కోర్టువారి ఎదుట పై తెలిపిన వాది,

పై తెలిపిన నంబరు దావాను ముస్లిం విడాకులు చట్టం క్రింద మీకు పై వాది తో జరిగిన వివాహం తేదీ : 04-11-2018 ని రద్దు పరచుచూ విడాకులు ను మంజూరు చేయించమని కోరుచూ దాఖలు చేయగా సదరు దావా మీ నోటీను నిమిత్తం తేది : 23-07-2024 న కు పై తెలిపిన కోర్టు వారు ఎదుట వాయిదా అయియున్నది ఇందు విషయమై మీకు ఎలాంటి ఆక్షేపణలు వున్నను పై తెలిపిన కోర్టు వారి ఎదుట తేదీ : 23-07-2024 న ఉదయం 10.30 గంటలకు హాజరుపడి మనవి చేసుకోనవలెను లేనియెడల మీ పరోక్షమందు ఈ దావా ను తీర్మానించెదరు అని తెలియపరచడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఒంగోలు

తేది : 10-07.2024

ఇట్లు
సుంకర వెంకట రంగయ్య
వాది తరపు అడ్వకేట్, ఒంగోలు

మహారాజశ్రీ నరసరావుపేట అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.పి.నెం.56/2022

బిట్వీన్ :

గోదవర్తి సత్యనారాయణ, తండ్రి వెంకట్రావు వయస్సు 49 సం.లు, డోర్ నెం.6-37, ఇర్లపాడు గ్రామము. పోట్లూరు పంచాయతి, శావల్యాపురం మండలం, పల్నాడు జిల్లా, ...పిటీషనర్

Vrs

R19). అన్నంరెడ్డి ధనలక్ష్మి, భర్తః వెంకట్రావు, వయస్సు 52సం.లు తలార్లపల్లి గ్రామము, నూజండ్ల మండలం, పల్నాడు జిల్లా.

R25). ముంద్రు అప్పారావు, తండ్రి: చంద్రయ్య, వయస్సు 60 సం.లు వేల్పూరు గ్రామము, శావల్యాపురం మండలము. పల్నాడు జిల్లా.

R32). ధనేకుల అనీల్ కుమార్, తండ్రి: రాధాకృష్ణ, వయస్సు 29 సం.లు ఇర్లపాడు గ్రామము, శావల్యాపురం మండలం, పల్నాడు జిల్లా.. ..... రెస్పాండెంట్స్

పైన తెలిపిన ఐ.పి.లో పిటీషనరు దివాలా దారుగా ప్రకటించుకొనుటకు దాఖలు చేసివున్నారు. పైన తెలిపిన దాఖలా ది.30.07.2024న ప్రతివాదులు నోటీసు నిమిత్తం వాయిదా వేయబడియున్నది. ఇందుమూలముగా ప్రతివాదులందరికి తెలియజేయునది ఏమనగా పైన ఉదహరించిన తారీకున ప్రతివాదులందరు పైన తెలిపిన కోర్టుకు హాజరు అయి వారివారి అభ్యంతరములు తెలియజేసుకొనవలసినదిగా తెలియ జేయడమైనది. పైన ఉదహరించిన తారీకున ప్రతివాదులు కోర్టుకు హాజరు కాని యెడల కోర్టువారు ప్రతివాదులకు అభ్యంతరము లేదని భావించి తగు చర్యలు తీసుకొనెదరు.

వాయిదా తేదీ:30.07.2024

ఇట్లు
వై.సురేష్‌బాబు
కె.ఎస్.ఎం.వి.నాయుడు,
వి.అమర్ బాబు
పిటీషనర్ తరపు న్యాయవాదులు
నరసరావుపేట & వినుకొండ

వేలం ప్రకటన
IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE, TENALI
EP. 30/2021 IN OS. 531/2019

Between :

shaik Abdul Rahaman, Tenali .....DHR

And

shaik Abdul Hafeez, Pedaravuru villege .... JDR

పై నెంబరు EPలో ఈ దిగువ షెడ్యూలు దాఖలా జెడిఆర్ యొక్క స్థిరాస్తిని పై కోర్టువారిచే ది. 29-7-2024 వ తేది ఉదయం గం. 10:30 ని॥ల అగాయతు వేలం వేయబడును. కావలసినవారు వేలం పాటలో పాల్గొని పాడుకొనవచ్చును.

Guntur District- Tenali sub-registry -Tenali Mandal- Jaggadiguntpalem gram panchayat - Chinaravuru village D.No.157-1 out of Ac.0-70 cents an extent of Ac.0-41 cents; D.No.157-2 out of Ac.0-05 cents; D. o.157-3 Ac.0-15 cents, combined single plot of Ac. 0-61 cents wet land bounded by:

East : Irrigation cannal and abutting to it land belonging to Gurivisetty Subba Rao

South: Land belonging to Suyadevara Pavan Kumar

West : Ir rogation canna and abutting to it land belonging to Kodali Bujji

North : Land belonging to Tirumalsetty Veera Raghavaiah

Within the above boundaries an extent of A.0-61 cents of wet Land.

DHR value Rs 20,000.00/-

Amina value Rs: 30,00,000/-

sale date. 29-7-2024,

further Hgring. 5-8-2024.

Note :EC లో అన్యాక్రాంతములు లేవు.

(శ్రీ కోర్టు వారి వుత్తర్వులతో)

ఆర్.సుబ్బారావు,
డిహెచ్ఆర్ తరపు అడ్వకేటు
తెనాలి.
సెల్ : 98858 25675.

Court Notice
IN THE COURT OF THE HON'BLE IV ADDL.CIVIL JUDGE(SENIOR DIVISION) ::GUNTUR
I.A No: 587/ 2023 and O.S.No:471 /2014

Between:

Katipalli Koteswara Rao .....Petitioner/ Plaintiff

AND

Pittu Sambi Reddy(Died)& Others ...Respondents/ Defendants

To,

R-5/D-5: Pittu Siva Naga Raju Reddy, S/o.Late Sambi Reddy, R/o.Agarthavarapadu(Vil), Pedakakani (Md), Guntur Dist. Presently R/o.Door No.4-12-34/A, Naidu Pet 2nd line, Guntur City.

పై నెంబరు దావా O.S No: 471/2014 లో 5వ ప్రతివాది మరియు సదరు దావాలోని I.A No:587/2023 లో ప్రపోజ్డ్ 5వ ప్రతివాది/ 5వ రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా సమన్లు/నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా,సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:25-07-2024న ఉ. గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కానీ, మీ అడ్వకేటు ద్వారా గానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచు కొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

వాయిదా తేది:25-07-2024

దివ్వి శ్రీనివాస రావు,
యం.అపర్ణ,
పిటీషనర్/ వాది తరపు అడ్వకేట్స్,
గుంటూరు.,సెల్: 89777 77377

మహారాజశ్రీ తెనాలి అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
I.P. 1/2023

బిట్వీన్ :

Guduru Narendranath .... పిటీషనర్

ఎదిరి

Parisa Srinu and others .... రెస్పాండెంట్స్

To,

R1 : Parisa Srinu, R/o Srungarapuram Village, Duggirala Mandal.

R2 : Mandapati Venkatesh, S/o Narasimha Rao, Thulluru Village & Mandal

R7 : Vinubhai Mohan Bhai Raval, S/o Mohan Bhai, O/o Imerys Ceramics Pvt. Ltd., Works Survey No. 332d8, NH-8, Opp. CEMA Factory, Nadiyad-387002, Kheda Dist. Gujarat.

R10 : Susheel Panda, O/o Imerys Ceramics Pvt. Ltd., Works Survey No. 332d8, NH-8, Opp. CEMA Factory, Nadiyad-387002, Kheda Dist. Gujarat.

పై నెంబరులో పిటీషనర్ సదరు కోర్టులో ఇన్‌సాల్వెంట్ పిటీషన్‌ను దాఖలు చేసియున్నందున మీ హాజరు నిమిత్తం ది. 01-8-2024 తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించ బడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదాతేది: 01-8-2024

ఆర్.అనిత,
పిటీషనర్ తరపు అడ్వకేట్,
తెనాలి. సెల్ : 8121716663.

జనరల్ నోటీసు
మహారాజశ్రీ అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి కోర్టు : నరసరావుపేట
ఐ.పి. 25/2024

బిట్వీన్ :

బొల్లినేని నాగవర్ధిని, భర్త : లేట్ రామచంద్రయ్య, ఉన్నవ, ఎడ్లపాడు మండలం.... పిటీషనరు

మరియు

1) బొల్లినేని హనుమంతరావు S/o వెంకటేశ్వర్లు, వయస్సు 70 సం॥లు, R/o కుమ్మరి బజారు, లైబ్రరీ సెంటర్.
2) దివ్వె శివనారాయణ S/oపిచ్చయ్య, వయస్సు 39 సం॥లు, R/o కుమ్మరి బజారు, లైబ్రరీ సెంటర్
3) బొల్లినేని పూర్ణచంద్రరావు, S/oరామయ్య, వయస్సు 46 సం॥లు, R/o కుమ్మరి బజారు, లైబ్రరీ సెంటర్
4) బొల్లినేని శ్రీదేవి, W/o పూర్ణచంద్రరావు, వయస్సు 42 సం॥లు, R/o కుమ్మరి బజారు, లైబ్రరీ సెంటర్
5) ఇడుపులపాటి చినసాంబయ్య S/o బుచ్చయ్య, వయస్సు 53 సం॥లు, R/o బ్రహ్మం గారి గుడి దగ్గర,
6) ఇడుపులపాటి సాయిబాబు S/o దశరధరామయ్య, వయస్సు 50 సం॥లు, R/o బ్రహ్మంగారి గుడి దగ్గర
7) సామినేని వీరయ్య, S/o సుబ్బారావు, వయస్సు 65 సం॥లు, R/o లైబ్రరీ సెంటర్
8) సామినేని నారాయణ, S/o సాంబయ్య, వయస్సు 38 సం॥లు, R/o లైబ్రరీ సెంటర్
9) పల్లపోతుల వీరయ్య, S/o అంజయ్య, వయస్సు 55 సం॥లు, R/o జెండా చెట్టు దగ్గర,
10) గొట్టం ప్రసాదు, S/o నాగయ్య, వయస్సు 50 సం॥లు, R/o కుమ్మరి బజారు.
11) ఓరుగంటి రమాదేవి W/o రాజారావు, వయస్సు 60 సం॥లు, R/o లైబ్రరీ సెంటర్
12) మానుకొండ శివమ్మ, W/o వసంతరావు, వయస్సు 55 సం॥లు, R/o బ్రహ్మంగారి గుడి దగ్గర

R1 to R12 R/o ఉన్నవ గ్రామం, యడ్లపాడు మండలం, పల్నాడుజిల్లా.

13) బొల్లినేని పార్వతి, W/o సురేష్, వయస్సు 45 సం॥లు, 1వ లైన్, రాజేంద్రనగర్, గుంటూరు. 76719 15014
14) చాతురాసుపల్లి వెంకటస్వామి S/o పిచ్చయ్య, వయస్సు 60 సం॥లు.
15) చాతురాసుపల్లి హనుమంతరావు, S/o పిచ్చయ్య, వయస్సు 55 సం॥లు

R14 to R15 R/o బ్రహ్మంగారి గుడి దగ్గర, ఉన్నవ గ్రామం, యడ్లపాడు మండలం, పల్నాడుజిల్లా.

16) షేక్ మస్తానీ, W/o షేక్ ఆసూన్, వయస్సు 40 సం॥లు, ముస్లిం బజారు, ఉన్నవ గ్రామం, యడ్లపాడు మండలం, పల్నాడుజిల్లా.
17) ఇడుపులపాటి నరసింహారావు, S/o కోటయ్య, వయస్సు 55 సం॥లు. C/o చాగంటి రామకృష్ణయ్య, బ్రహ్మంగారి గుడి దగ్గర
18) బొల్లినేని సత్యవతి W/o వెంకటేశ్వర్లు, వయస్సు 60 సం॥లు
19) అత్తోట ప్రసాదు, S/o తెలియదు, వయస్సు 65 సం॥లు, కేరాఫ్ యడ్లపల్లి శ్రీరామమూర్తి
20) యడ్లపల్లి శ్రీరామమూర్తి, S/o రాఘవయ్య, వయస్సు 45 సం॥లు

R17 to R20 R/o బ్రహ్మంగారి గుడి దగ్గర, ఉన్నవ గ్రామం, యడ్లపాడు మండలం, పల్నాడుజిల్లా.

21) సామినేని రాంబాబు S/o బ్రహ్మయ్య, వయస్సు 40 సం॥లు, R/o గల్లావారి బజారు, ఉన్నవ గ్రామం, యడ్లపాడు మండలం, పల్నాడుజిల్లా.
22) సామినేని రామయ్య, S/o వెంకటేశ్వర్లు, వయస్సు 45 సం॥లు, R/o బ్రహ్మంగారి గుడి దగ్గర, ఉన్నవ గ్రామం, యడ్లపాడు మండలం.
23) శ్రీ అఫీషియల్ రిసీవర్ గారు, జిల్లా కోర్టు కాంపౌండ్, నరసరావుపేట ..... రెస్పాండెంట్స్

పై నెంబరు ఐ.పి.లోని పిటీషనర్ తనను ఇన్‌సాల్వెంట్‌గా నిర్ణయం చేయమని కోరుతూ పిటీషన్ దాఖలు చేయగా, సదరు పిటీషన్‌పై ఎవరికైనా అభ్యంతరములు వుంటే తెలుపుకోవలసినదిగా మహారాజశ్రీ కోర్టువారు జనరల్ నోటీసు నిమిత్తమై ది. **26-7-2024**కు వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, మీ తరపు వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనియెడల శ్రీ కోర్టువారు మీ పరోక్షమున తీర్మానించగలవారు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది : 26-7-2024

నరసరావుపేట.

తేది: 11-7-2024

కె.వరప్రసాద్,
పిటీషనర్ తరపు న్యాయవాది,
సెల్ : 7893862499



వెన్నాదేవిలో నర్సరీలను పరిశీలించిన ఉద్యానవన శాఖ అధికారి నవీన్ కుమార్

నర్సరీలకు లైసెన్స్ తప్పనిసరి

ప్రజాశక్తి -సత్తెనపల్లి రూరల్

మిర్చి నర్సరీ నిర్వాహకులు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలని సత్తెనపల్లి ఉద్యానవన శాఖ అధికారి దాసరి నవీన్ కుమార్ చెప్పారు. మండలంలోని వెన్నాదేవి, కంకణాలపల్లిలో మిర్చి షేడ్ నెట్ నర్సరీలను ఆయన బుధవారం పరిశీలించారు. మిర్చి నారు కొనుగోలు చేసే రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని ఆదేశించారు. లాటు నంబరు, మిర్చి రకం తప్పనిసరిగా బిల్లులో నమోదు చేయాలని సూచించారు. లైసెన్సు కోసం భరోసా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.



రైతు గురవారెడ్డికి వెండి బిళ్లను బహూకరిస్తున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఐ.మురళి

కోరమండల్ లాటరీలో రైతులకు 50 గ్రాముల వెండి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కోరమండల్ లాటరీలో రైతుకు 50 గ్రాముల వెండి బహుమతి లభించింది. ఏపి మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో గతేడాది రబీ సీజన్లో కోరమాండల్ ఇంటర్నేషనల్ నిర్వహించిన రైతు సంబరాల సమయంలో ఎరువులు కొనుగోలు చేసిన బొల్లాపల్లి మండలం, గుట్లపల్లికి చెందిన గంగసాని గురవారెడ్డిని లాటరీ పద్ధతిలో ఎంపిక చేసి 50 గ్రాముల వెండిని జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో జిల్లా వ్యవసాయ అధికారి ఐ.మురళి అందజేశారు. కార్యక్రమంలో మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్ ఆర్.జె.కృష్ణారావు, కోరమాండల్ సీనియర్ మేనేజర్ విజయకుమార్ పాల్గొన్నారు.



స్టూడెంట్ కిట్లను తనిఖీ చేస్తున్న రాష్ట్ర పరిశీలకురాలు పి.వనజ

స్టూడెంట్ కిట్లు నూరుశాతం పంపిణీ చేయాలి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

విద్యార్థులకు నూరు శాతం స్టూడెంట్ కిట్లు పంపిణీ చేయాలని విద్యాశాఖాధికారులను విద్యా కానుక రాష్ట్ర పరిశీలకులు పి.వనజ ఆదేశించారు. ముప్పాళ్ళ, సత్తెనపల్లిలో స్టూడెంట్ కిట్ల నిల్వ కేంద్రాన్ని సమగ్ర శిక్షా అభియాన్ పల్నాడు జిల్లా అకడమిక్ మోనటరింగ్ అధికారి శ్రీనివాసరావుతో కలిసి వనజ బుధవారం తనిఖీ చేశారు. స్టూడెంట్ కిట్ల నాణ్యతను పరిశీలించి, రికార్డులను తనిఖీ చేశారు. ఎన్ని కిట్లు వచ్చాయి? ఎన్ని పంపిణీ చేశారు? అనే వివరాలపై మండల విద్యాశాఖ అధికారి ఎ.శ్రీనివాసరావుతో మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఇఒ-2 ఎ.రాఘవేంద్రరావు, సత్తెనపల్లి, ముప్పాళ్ల మండలకు చెందిన సిఆర్పిలు, ఎంఐఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

స్కీమ్ వర్కర్ల పొట్టకొట్టేలా వేధింపులు

- మంచిన ఆశించిన వారిలో భయాన్ని పెంచుతున్నారు
- మానుకోకుంటే గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుంది
- సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలి
- కోర్కెల దినోత్సవం సందర్భంగా స్కీమ్ వర్కర్ల ర్యాలీ, ఆర్డీవో కార్యాలయాల్లో వినతిపత్రాలు



గురజాలలో నిరసన





సత్తెనపల్లిలో ఆర్డిఒ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న స్కీమ్ వర్కర్లు, విఆర్ఎలు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, విఒఎ తదితర స్కీమ్ వర్కర్లపై రాజకీయ వేధింపులు మానుకోవాలని సిఐటియు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు గుంటూరు విజయకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోర్కెల దినోత్సవం సందర్భంగా స్కీం వర్కర్లు పట్టణంలో గురువారం భారీ ప్రదర్శన చేశారు. స్థానిక పుతుంబాక భవన్ నుండి తాలూకా సెంటర్ మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు ప్రదర్శన సాగింది. అనంతరం అంగన్వాడీ యూనియన్ మండల అధ్యక్షులు జి.సుజాత అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో విజయకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినప్పుడల్లా స్కీం వర్కర్లపై రాజకీయ వేధింపులు నిత్యకృత్యమయ్యాయని విమర్శించారు. పాత ప్రభుత్వం పాడు చేసిందని కొత్త ప్రభుత్వం బాగు చేస్తుందని ఆశపడ్డ స్కీం వర్కర్లందరూ భయభ్రాంతులకు గురై అభద్రతాభావంతో బతకావాల్సి వస్తోందని ఆవేదన వెలిబుచ్చారు. స్కీం వర్కర్లంటే నామినేటెడ్ పోస్టులు కాదని, అర్హతను బట్టి ఉద్యోగాల్లో చేరిన వారిని గుర్తు చేశారు. కొత్తగా వచ్చిన ప్రభుత్వం గత ప్రభుత్వ ఇచ్చిన హామీలకు సంబంధించిన జీవోలను వెంటనే విడుదల చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు వేతనాలు పెంచాలన్నారు. వేధింపులు, ఒత్తిళ్లను ఎదుర్కొనేందుకు స్కీమ్ వర్కర్లు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం సిఐటియు మండల కార్యదర్శి పి.మహేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జి.రవిబాబు మాట్లాడారు. అనంతరం అనంతరం ఆర్డీవో కార్యాలయం ఏవో షేక్ హుస్సేన్కు వినతిపత్రం అందజేశారు. సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం.హరిపోతురాజు, ఐద్వా జిల్లా కార్యదర్శి జి.రజిని, పట్టణ కార్యదర్శి జి.ఉమశ్రీ, డివైఎఫ్ఐ నాయకులు జె.రాజ్కుమార్, అంగన్వాడీ యూనియన్ నాయకులు విజయలక్ష్మి, ధనలక్ష్మి, దుర్గాభవాని, అంజలి, జ్యోతి లక్ష్మి, వీరమ్మ రాజ్యలక్ష్మి, లక్ష్మితోపాటు పెత్తఎత్తున స్కీమ్వర్క్కర్లు, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

విఆర్ఎల నిరసన

స్థానిక ఆర్డిఒ కార్యాలయం వద్ద గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు షేక్ బందగీ సాహెబ్ మాట్లాడుతూ వీఆర్ఏలకు పే స్కేలు అమలు చేయాల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏడేళ్లుగా వీఆర్ఏలకు కనీసం ఒక్క రూపాయి కూడా వేతనం పెరగలేదన్నారు. అర్హతున్న వీఆర్ఏలకు వీఆర్వోగా ప్రమోషన్ ఇవ్వాలని, తెలంగాణ రాష్ట్రంలో మాదిరిగా విద్యా అర్హత ఆధారంగా వీఆర్ఏలను వివిధ శాఖలలో నియమించాలని, నామినీలుగా పనిచేస్తున్న వారిని వీఆర్ఏలగా నియమించాలని కోరారు. అనంతరం ఆర్డీవో కార్యాలయ ఏవో హుస్సేన్కు వినత పత్రం ఇచ్చారు. నాయకులు మహేష్, సుబ్బారావు, రవి, చాంద్బాషా, శ్రీకాంత్, బుడే, బాజీ, గౌసు, మురళి, రఫీ, బ్రహ్మయ్య, శ్రీనివాసరావు, దేశ్పతి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - గురజాల

స్థానిక ఆర్డిఒ కార్యాలయం వద్ద స్కీమ్ వర్కర్లు సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలిపి అధికారులకు వినతిపత్రం అందజేశారు. వీరికి మద్దతుగా రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు మాట్లాడుతూ అంగన్వాడి, ఆశ, మధ్యాహ్న భోజనం కార్మికుల సమ్మె సందర్భంగా గత ప్రభుత్వ ఇచ్చిన హామీలను కొత్త ప్రభుత్వం వెంటనే అమలు చేయాలన్నారు. స్కీమ్ వర్కర్ల కడుపుకొట్టేలా రాజకీయ వేధింపులకు పాల్పడుతున్నారని, ఇదే కొనసాగితే గత ప్రభుత్వానికి పట్టిన గతే ఇప్పుడున్న ప్రభుత్వానికీ పడుతుందని హెచ్చరించారు. పల్నాడు జిల్లాలో కొత్త పరిశ్రమలను నిర్మించి ఉపాధి కల్పించాలని, కొత్త ఉద్యోగాలను సృష్టించా లని కోరారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు బి.మహేష్, టి.శ్రీనివాసరావు, షేక్ హజ్ర, డి.శాంతమణి, రత్నం, జ్యోతి, సీత, షేక్ మహబూబ్లా, శివరంజని, మల్లేశ్వరి, విజయలక్ష్మి, సుజాత, వెంకటరమణ పాల్గొన్నారు.



మంత్రి లోకేష్కు యడవల్లి రైతుల వినతి

ప్రజాశక్తి - చిలకలూరిపేట

తమ భూములను తమకు ఇప్పిస్తామంటూ గతంలో హామీ ఇచ్చిన వైఎస్ జగన్మోహన్రెడ్డి మోసం చేశారని, ప్రస్తుత ప్రభుత్వమైనా న్యాయం చేయాలని మండలంలోని యడవల్లికి చెందిన ఎస్సీ, ఎస్టీ రైతులు బుధవారం మంత్రి నారా లోకేష్కు విన్నవించారు. తాడేపల్లిలోని ప్రజాదర్బార్లో మంత్రిని కలిసిన రైతులు తమ సమస్యను వివరించారు. గతంలో భూములను ఎమ్మెల్యే పుల్లారావు తీసుకున్నారని విమర్శించిన విడదల రజిని మోసపూరిత మాటలతో గెలిసి హామీలను విస్మరించారని అన్నారు. ఆమె సారధ్యంలోనే రూ.కోట్ల విలువ కలిగిన మైనింగ్ భూములను కాజేశారని అన్నారు. దళితుల భూములను లాక్కోవడంలో జగన్మో హన్రెడ్డి కుటుంబ సభ్యుల పాత్రా ఉందని అన్నారు. ఈ అంశంలో తమకు న్యాయం చేయడంతోపాటు లిఫ్ట్ ఇరిగేష న్ను అందుబాటులోకి తెవాలని కోరారు. ఈ భూముల వ్యవహారం మొత్తం న్యాయ స్థానం పరిధిలో ఉన్నా మైనింగ్ నిలుపుదల చేయకుండా పనులు చేస్తున్నారన్నారని తెలిపారు. దీనిపై పరిశీలించి న్యాయం చేస్తామని లోకేష్ బదులిచ్చారు. కార్యక్రమంలో కాకాని రోశయ్య, తాళ్లూరి వెంకట్రావు, వేల్పుల శ్యామేలు, మల్లవరపు మరియబాబు, కొమ్మలపాటి శివ, ఇతర రైతులు పాల్గొన్నారు.

ట్యాపుల కోసం బూస్టర్ రూం ప్రారంభం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణ ప్రజలకు తాగునీరు కొరత లేకుండా చూడాలని, నీటి వృథాను అధికారులు, ప్రజలు బాధ్యతాయుతంగా అరికట్టాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. పట్టణంలోని 1, 2, 3, 4, 5 వార్డులకు తాగునీరు సరఫరా చేసే పంపులకు బూస్టర్ రూంను ఎమ్మెల్యే బుధవారం ప్రారంభించారు. దాదాపు 10 నెలలుగా అవస్థలు పడుతున్న ప్రజానీకానికి ఒక్క నెలలో పరిష్కారం చూపామన్నారు. గతంలో ఇలాంటి బూస్టర్లు లేకపోవడంతో అరకొర నీటి సరఫరాతో ప్రజలు అవస్థలు పడ్డారని, ఇకపై ఇబ్బంది ఉండదని చెప్పారు. రూ.20 లక్షల విలువైన బూస్టర్ ఏర్పాటుతో ఎత్తు ప్రాంతాల్లో ఉండే వారికి, టిడ్కో ఇళ్ల నివాశితులకు ఎక్కువ మేలు జరగనుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సి.రవిచంద్రారెడ్డి, డిఇఒ శ్రీనివాసరావు, టిడిపి నాయకులు డి.చిన్నపరెడ్డి, కె.బాబు, షంషేర్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



కార్మిక హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమిద్దాం

తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాలు, నిరసన ర్యాలీలు

ప్రజాశక్తి - పెదకాకాని

అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, పని భద్రత కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు డిమాండ్ చేశారు. దేశవ్యాప్త డిమాండ్స్‌డేలో భాగంగా బుధవారం పెదకాకాని తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నాలో ప్రసంగించారు. కార్మికుల పోరాటాలకు సంపూర్ణమద్దతు తెలిపారు. సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పాశం రామారావు మాట్లాడుతు కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక దీర్ఘకాలంగా కార్మికవర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి 'నాలుగు కార్మిక కోడ్'లను తెచ్చి కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా కార్మిక హక్కులను తాకట్టు పెట్టాడని చెప్పారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా కార్పొరేట్‌సంస్థలకు ధారాదత్తం చేస్తుందని, దానిలో భాగమే విశాఖ ఉక్కును ప్రైవేటీకరించే కుట్రని తెలిపారు. ఈ విధానాలను కార్మికులు వ్యతిరేకించాలని పిలుపిచ్చారు. ఎన్ శివాజి మాట్లాడుతు అంగన్వాడీలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, పంచాయతీ, మున్సిపల్, పారిశుధ్య కార్మికుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు రాజా రమేష్, రాజ్యలక్ష్మి, వరకుమారి, విజయలక్ష్మి, కె సత్యాన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి : మంగళగిరి పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ర్యాలీ సిఐటియు కార్యాలయం నుండి ప్రారంభమై గౌతమ్ బుద్ధ రోడ్డు, పాత బస్టాండ్ సెంటర్, కొత్త బస్టాండ్ సెంటర్ మీదుగా తాసిల్దార్ కార్యాలయానికి చేరింది. అనంతరం ధర్నా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన భారతీయ న్యాయ సంహిత లోని 10 సెక్షన్ ను అమలు నిలిపివేయాలని, జీవో 21న రద్దు చేయాలని తదితర డిమాండ్స్ తో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు జెవి రాఘవులు మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు మంగళగిరి పట్టణ కార్యదర్శి ఎం బాలాజీ, అధ్యక్షులు వై కమలాకర్, సిఐటియు నాయకులు షేక్ జానీ భాష, టి శ్రీరాములు, అంగన్వాడీ యూనియన్ నాయకురాలు హేమలత, అంబులెన్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు రాజు, రామకోటయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసించాలని కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆంధ్ర మాల్యాద్రి అన్నారు. డిమాండ్స్ డేలో భాగంగా తాడేపల్లి తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాల్యాద్రి మాట్లాడుతూ మూడో సారి ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి మెజార్టీ రాక మిత్రుల మీద ఆధారపడిన బిజెపి ప్రభుత్వంలో మార్పు వస్తుందనుకున్న అంచనాలు తారుమారు అయ్యాయన్నారు. తన మతతత్వ విధానాలను మరింత జోరుగా అమలు చేస్తుందన్నారు. అంగన్‌వాడీ, ఆశ, మధ్యాహ్న భోజన పథకం, సమగ్ర శిక్ష అభియాన్, ఉపాధి హామీ, వెలుగు, మెప్మా, అయుష్ తదితర స్కీమ్ వర్కర్ల కార్మికులను ప్రభుత్వ కార్మికులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, సిఐటియు నాయకులు దొంతిరెడ్డి వెంకటరెడ్డి, బూరుగ వెంకటేశ్వర్లు ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె.లక్ష్మి, వెంగమ్మ, సుజాత, కొట్టె కరుణాకరరావు, డివి భాస్కరరెడ్డి, ఎ.శౌరిబర్తులం, శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి దుగ్గిరాల : దుగ్గిరాలలో అంగన్వాడి కార్మికులు ఆశా వర్కర్లు స్థానిక తాసిల్దార్ కే రవి బాబుకు వినతి పత్రాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో సిఐటియు మండల ఉపాధ్యక్షుడు జెట్టి బాలరాజు, అంగన్వాడీలు టీ జయ సిహెచ్ నాగమణి సిహెచ్ ప్రమీల ఎన్ రాధా సుభాషిని ఆశ వర్కర్లు సిహెచ్ వెంకటేశ్వరమ్మనాయకులు మంగళగిరి వెంకటేశ్వర్లు, గండికోట వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం తహశీల్దార్‌కు వినతి పత్రం ఇచ్చారు.

ప్రజాశక్తి -తాడికొండ : అంబేద్కర్ విగ్రహం నుండి ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని, అక్కడ నిరసన తెలిపారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ కె. ప్రసాద్ కు వినత పత్రం అందజేశారు .కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎడ్లపల్లి గాంధీ రామ్మోహన్రావు, రైతు సంఘం నాయకులు చింతల భాస్కరరావు, అంగన్వాడీ వర్కర్లు విజయలక్ష్మి, ప్రేమకుమారి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చేబ్రోలు : ఓచేబ్రోలులో ప్రదర్శన, తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ మాట్లాడుతు 42 రోజుల సమ్మె సందర్భంగా అంగన్వాడీలకు గత రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన హామీలను మినిట్స్ రూపంలో ఇచ్చినప్పటికి వాటిని అమలు చేయడానికి జీవోలు ఇవ్వలేదని ,దాని పై ఈ ప్రభుత్వం ఆర్డర్స్ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్కే మస్తాన్ వలి, సిహెచ్ హనుమంతరావు, పీ చౌడయ్య, ఆదిశేషు, శారదా, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -ప్రత్తిపాడు : ప్రత్తిపాడు మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమానికి సిఐటియు మండల అధ్యక్షురాలు కే జ్యోతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బి లక్ష్మణరావు మాట్లాడుతు బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను రద్దు చేస్తూ, వివిధ రకాల స్కీములకు నిధులు కోత విధిస్తూ స్కీములను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తుందని తక్షణమే ఇటువంటి చర్యలను వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం మండల తహసిల్దార్ పద్మజా కి వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు సుభాషిని, కరిమూన్, శ్రీదేవి, కుసుమ, సిరాజ్, భారతి, నజీరా, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ఫిరంగిపురం : ఫిరంగిపురం మండల కేంద్రంలో అంగన్వాడి కార్యకర్తలు, పంచాయతీ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొనే సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ర్యాలీ నిర్వహించి తహశీల్దార్‌కు వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి షేక్ మస్తాన్ వలి, నాయకులువిజయ కుమారి, పి రజిని, నందిని తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్ : హక్కుల దినోత్సవం సందర్భంగా పెదనందిపాడులో సి.ఐ.టి.యు.ఆధ్వర్యంలో పలు ప్రజా సంఘాలు నిరసన ప్రదర్శనలు నిర్వహించి మండల డిప్యూటీ తాహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు దొప్పలపూడి రమేష్ బాబు, ఫణిదపు భువనేశ్వరి, శివపార్వతి, మర్రి లక్ష్మి, జంపని రామారావు, ముద్దన వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మేడికొండూరు : హక్కులు సాధనకు కార్మికులందరూ ఐక్యంగా ఉద్యమించాలని కౌలురైతు సంఘం నాయకులు బోట్ల రామకృష్ణ అన్నారు. మేడికొండూరులో కార్మికుల హక్కుల సాధన పై ర్యాలీ సిఐటియు ఆధ్వర్యంలో జరిగింది. అనంతరం డిప్యూటీ తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఎస్ఎం భాష, ఎం ధనలక్ష్మి, మోహన్ బాబు, రత్తయ్య , నీకో కంపెనీ నాయకులు జాన్ పీరా ,గోపి, ఎం గౌస్య, తదితరులు పాల్గొన్నారు.


పెదకాకానిలో మాట్లాడుతున్న పాశం రామారావు


తాడేపల్లిలో మాట్లాడుతున్న ఆంధ్ర మాల్యాద్రి


మంగళగిరిలో


తాడికొండలో వినతి పత్రం ఇస్తున్న నాయకులు


తుళ్లూరులో మానవహారంతో నిరసన



తెనాలిలో మాట్లాడుతున్న బాబూప్రసాద్


చేబ్రోలులో ప్రదర్శన


ఫిరంగిపురంలో వినతి పత్రం ఇస్తున్న నాయకులు


ప్రత్తిపాడులో


మేడికొండూరులో


దుగ్గిరాలలో వినతిపత్రం ఇస్తున్న నాయకులు


కొల్లిపరలో


పెదనందిపాడులో వినతి పత్రం ఇస్తున్న నాయకులు

డయేరియాను 48 గంటల్లో అదుపు చేయాలి

- అధికారులకు కలెక్టర్, ఎమ్మెల్యే ఆదేశం -తాగునీరు, పారిశుధ్య నిర్వహణపై సూచనలు
- పిడుగురాళ్లలో వ్యాధి ప్రభావిత ప్రాంతాల్లో పరిశీలన, అధికారులతో సమీక్ష



బాధితులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు, కలెక్టర్ అరుణ్‌బాబు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పట్టణంలో డయేరియా కేసులు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాస రావు బుధవారం అధికారులతో సమీక్షించారు. డయేరియా ప్రభావిత ప్రాంతాలైన మారుతి నగర్, లెనిన్ నగర్, ఎస్సీ కాలనీలో పర్యటించారు. లెనిన్ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్లో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. డయేరియాతో మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించారు. అనంతరం పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా నందు అధికారులతో సమీక్షించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో పారిశుధ్యం సరిగాలేదని, లెనిన్ నగర్‌లో డ్రెయినేజీ వ్యవస్థ అధ్వానంగా ఉందని చెప్పారు. అదనపు కార్మికులను పెట్టయినా సరే కాల్వలను బాగుచేయించాలన్నారు. కుక్కల బెడదా ఎక్కువైందని, సత్వరమే నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పట్టణంలో అనేక ఆర్వో ప్లాంట్లు ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా నిర్వహిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని చెప్పారు. డయేరియా బాధిత కుటుంబాలకు న్యాయం చేస్తామన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ పట్టణంలో డయేరియా మరణాలు కూడా నమోదవుతున్నాయని, మరో 48 గంటల్లో డయేరియా వ్యాధి అదుపులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. బాధిత ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలు చేయాలని, పాఠశాలల్లో నీటిని సేకరించి పరీక్షలు నిర్వహించాలని, వైద్యసేవలను వేగవంతం చేయాలని చెప్పారు. పానీపూరి బండ్లు నిలిపివేయాలన్నారు. డ్రెయినేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రణాళికను రూపొందించాలన్నారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవిబాబు మాట్లాడుతూ గడిచిన వారం రోజులుగా డయేరియా ప్రభావిత ప్రాంతాల్లో వైద్యశిబిరాలు ఏర్పాటు చేశామని, అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉంచామని, మందులు సమృద్ధిగా ఉన్నాయని వివరించారు. ప్రజలు కాచి చల్లార్చిన నీటిని తాగాలని సూచించారు. సమీక్ష సమావేశంలో ఆర్డీవో రవికాంత్‌రెడ్డి మున్సిపల్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ఆ భూములను వెనక్కు తీసుకుంటాం : ఎమ్మెల్యే

వైసిపి ప్రభుత్వ హయాంలో గత ఐదేళ్లలో గురజాల నియోజకవర్గంలో జరిగిన అక్రమాలపై విచారణ చేపడతామని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. బుధవారం పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లాలో విలేకర్లతో మాట్లాడారు. ప్రభుత్వ భూములను రికార్డులు తారుమారు చేసి, దోచుకుని బ్యాంకులలో తనకా పెట్టి లోను తీసుకున్నారని చెప్పారు. ఆ భూములను వెనక్కి తీసుకుంటామని, అందుకు సిఎం చంద్రబాబు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వానికి అవసరమైనప్పుడు పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వ భూములు ఎంతో అవసరమన్నారు. గత ప్రభుత్వం లేక్కలేనన్ని అప్పులు చేసిందని, రాష్ట్ర ఖజానా ఖాళీ అయ్యిందని అన్నారు. సమావేశంలో గురజాల ఆర్డీవో రవికాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సుబ్బారావు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



మట్టి నమూనాల సేకరణపై విద్యార్థులకు శిక్షణ

ప్రజాశక్తి - చిలకలూరిపేట

మండలంలోని మద్దిరాల జవహర్ నవోదయ విద్యాలయం విద్యార్థులకు స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. మట్టి నమూనాల సేకరణపై విద్యార్థులకు వివరించడంతోపాటు ప్రదర్శన ఏర్పాటు చేశారు. వ్యవసాయ శాఖ, ఆత్మ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిని టి.శ్రీలత, పల్నాడు జిల్లా ఏరువాక కేంద్రం కో-ఆర్డినేటర్ సత్యగోపాల్, ఎడిఎ పి.మస్తానమ్మ, జి.వరలక్ష్మి, రాజ, శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ నరసింహారావు పాల్గొన్నారు.

వినియోగదారులకు నష్టం కలిగేలా విద్యుత్ బిల్లులు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

సామాన్యులు విద్యుత్ బిల్లులు సునాయాసంగా చెల్లించేందుకు అవకాశం లేకుండా పోయిందని జాతీయ వినియోగదారుల సంఘం ఉపాధ్యక్షులు చదలవాడ హరిబాబు అన్నారు. విద్యుత్ శాఖ ఉద్యోగులు 30 రోజులకు బిల్లు తీయాల్సి ఉన్నా 31 నుండి 40 రోజుల వరకు తీస్తున్నారని, దీంతో శ్లాబ్ మారి బిల్లు పెరుగుతోందని చెప్పారు. ఈ మోసాన్ని నివారించేందుకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలని కోరారు.

రెండు నెలలుగా జీతాలందని సమగ్రశిక్ష ఉద్యోగులు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 25 వేల మంది ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులు, ఉపాధ్యాయులు పని చేస్తున్నారని, వీరికి రెండు నెలలుగా జీతాలు అందడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం సత్వరమే జమ చేయాలని ఎస్‌టియు రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కె.కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక మున్సిపల్ ఎస్టీయు కార్యాలయంలో రాష్ట్ర మాజీ అధ్యక్షులు పి.శ్రీనివాసరావుతో కలిసి విలేకర్లతో మాట్లాడుతూ మండల విద్యా వనరుల కేంద్రంలో పని చేస్తున్న అటెండర్, యం.ఐ.యస్ కోఆర్డినేటర్స్, అకౌంటెంట్స్, ఆర్ట్, క్రాఫ్ట్ టీచర్లు, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో పని చేస్తున్న ప్రిన్సిపల్స్, టీచర్స్, సిబ్బంది కుటుంబాలు జీతాలు అందక ఇబ్బంది పడుతున్నాయని, ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. సమావేశంలో నాయకులు వి.అక్కయ్య, జమీర్ బాషా, మల్లేశ్వరరావు, కోటేశ్వరరావు, జయప్రకాష్ పాల్గొన్నారు.



కౌలు రైతులకు భూ యజమానులు సహకరించాలి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

పంట సాగుదారుల హక్కు పత్రాలు తీసుకునేందుకు కౌలు రైతులకు భూ యజమానులు సహకరించాలని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డిబిఆర్‌సి) జిల్లా కో-ఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆటో ప్రచారాన్ని మండలంలోని నందిగామలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు బుధవారం ప్రారంభించారు. చిన్నప్ప మాట్లాడుతూ నందిగామ, అబ్బూరు, ఫణిదం, భట్లూరు గ్రామాల్లో కౌలు రైతుల ప్రచార ఉద్యమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఖరీఫ్‌లో కౌలు రైతులకు రుణాలు మంజూరు, కిసాన్ క్రెడిట్ కార్డులు జారీ, వివిధ రుణ సంస్థల నుండి తీసుకున్న రుణాన్ని ఇంతవరకు చెల్లించని రైతులకు తిరిగి రుణం చెల్లించేటట్లు అవగాహన తదితర కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమంలో డిబిఆర్‌సి ఏరియా కో-ఆర్డినేటర్ ఎం.వెంకట రమణ, కోటిరత్నం పాల్గొన్నారు.

పౌరసేవల్లో లోటు రానివ్వొద్దు

అధికారులతో ఎమ్మెల్యే పుల్లారావు సమీక్ష



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

తాగునీరు, పారిశుధ్యం, ఇతర పౌర సేవల విషయంలో ఏ లోటూ రానివ్వొదన్ని అధికారులకు ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు సూచించారు. పట్టణంలోని తన నివాసంలో అధికారులతో బుధవారం సమీక్షించిన పుల్లారావు మాట్లాడుతూ నిధుల విషయం ప్రభుత్వం చూసుకుంటుందని, సేవల విషయంలో అధికారులు సమర్థవంతంగా పని చేయాలని కోరారు. కలవరపెడుతున్న డయేరియా, ఇతర నీటి సంబంధిత వ్యాధుల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. పట్టణ శివారు ప్రాంతాల్లో తాగునీటి సమస్య, వీధి దీపాల నిర్వహణ, పారిశుధ్యం, డంపింగ్ యార్డుకు చెత్త తరలింపు అంశాలపై దిశానిర్దేశం చేశారు. రహదారుల వెంట పెద్ద మొత్తంలో వ్యర్థాలు వేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, అవి పునరావృతం కాకుండా చూడాలని అన్నారు. వర్షాకాలం నేపథ్యంలో దోమలు వృద్ధి చెందకుండా జాగ్రత్తలు చేపట్టాన్నారు.

నవధాన్యాలు కలియదున్నితే బంగారు పంటలే



ప్రజాశక్తి - పెదకూరపాడు

నవధాన్యాలు చల్లి దుక్కిలో కలయదునడం ద్వారా రైతుల బంగారు పంటలు పండించవచ్చని ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ అమల కుమారి అన్నారు. పెదకూరపాడుకు చెందిన ప్రకృతి రైతు దర్శి శేషారావు సాగుచేసిన పిఎండిఎస్‌ను ఆమె బుధవారం పరిశీలించారు. పిఎండిఎస్ పంట 45 రోజుల తర్వాత పశు గ్రాసంగా ఉపయోగించుకోవచ్చని, ఇది పూర్తయ్యక భూమిలో కలియ దున్నటం ద్వారా భూసారం పెరుగుతందని అన్నారు. పత్తిరైతులు ప్రధానంగా ఆరు సాళ్లకు ఒక కందిసాలు పెట్టుకోవాలని సూచించారు. పంటకు రక్షణ కవచంలాగా పొలం చుట్టూ మూడు వరసలు జొన్న, సజ్జ వేసుకోవాలన్నారు. పత్తి సాళ్ల మధ్యలో సజ్జ, గోరు చిక్కుడు, బెండ, మినుము, పెసర, అలసందలు రెండు రెండు వరసలు పెట్టుకోవాలన్నారు. పత్తి మొక్కకు మొక్కకు మధ్యలో ఆకు కూరలు వేయాలని సూచించారు. అంతర పంటల సాగు వల్ల రసాయన ఎరువులు వేయాల్సిన అవసరం ఉండదన్నారు. మండల వ్యవసాయ అధికారి శాంతి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా తక్కువ ఖర్చుతో నాణ్యమైన ఉత్పత్తులు, అధిక రాబడి పొందొచ్చని చెప్పారు.

పండ్ల తోటల పెంపకంపై అవగాహన కల్పించాలి

పండ్ల తోటల పెంపకంపై రైతులకు అవగాహన కల్పించాలని పెదకూరపాడు ఎంపిడిఒ పి.మల్లేశ్వరి కోరారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో క్షేత్ర సహాయకుల సమావేశం ఏపీవో కోటేశ్వరావు అధ్యక్షతన జరిగింది. ఎంపిడిఒ మాట్లాడుతూ గ్రామాల్లో గ్రామసభలు పెట్టి పండ్ల తోటలకు ఇచ్చే రాయితీలపై అవగాహన కల్పించాలన్నారు. ఏపీవో కోటేశ్వరావు మాట్లాడుతూ గోకులాలు, మినీ గోకులాలు షెడ్లకు ప్రభుత్వము రాయితీ ఇస్తుందన్నారు. వీటిని కూడా రైతులకు తెలియజేయాలన్నారు. ఉపాధి హామీ పనులు పూర్తిస్థాయిలో వ్యవసాయ పనులు సాగే వరకూ కొనసాగించాలని చెప్పారు.



పాడిరైతులకు సంగ డెయిరీ బోనస్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పాడి పరిశ్రమ అభివృద్ధికి, ఉత్పత్తిదారుల ఆర్థికాభివృద్ధికి సంగం డెయిరీ కట్టుబడి ఉందని నరసరావుపేట పాలశీతలీకరణ మేనేజర్ టి.వీరేంద్రకుమార్ అన్నారు. రొంపిచర్ల మండలం దాసరిపాలెం, నల్లగార్లపాడు గ్రామాల్లో బుధవారం పాల ఉత్పత్తి దారులకు 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బోనస్‌ను పంపిణీ చేశారు. దాసరిపాలెంలో 79 మందికి రూ.6.10 లక్షలు, నల్లగార్లపాడులో 70 మందికి రూ.4.29 లక్షలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వీరేంద్రకుమార్ మాట్లాడుతూ రైతులకు సకాలంలో బిల్లులు అందజేయడంతో పాటు ప్రతి గ్రామంలో ప్రతినెలాల ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించి మందులు ఇస్తున్నట్లు చెప్పారు. నామమాత్రపు రుసుముతో పశువులకు అత్యవసర వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. రాయితీపై పశుగ్రాస విత్తనాలు, చాఫ్ కట్టర్, బ్రష్ కట్టర్, పోషక విలువలు కలిగిన దాణా అందజేస్తున్నామని చెప్పారు. పాడి రైతులు సంగం డెయిరీలో పాలు పోయాలని కోరారు.

పేద మహిళకు ఇన్నర్‌వీల్ క్లబ్ వితరణ

ప్రజాశక్తి - చిలకలూరిపేట



పేదలకు ఇన్నర్‌వీల్ అండగా ఉంటుందని ఇన్నర్‌వీల్ క్లబ్ చిలకలూరిపేట అధ్యక్షులు గట్టు సరోజిని చెప్పారు. పట్టణానికి చెందిన పి.మరియమ్మకు గృహ నిర్మాణ కోసం రూ.25 వేలను బుధవారం ఆందజేశారు. క్లబ్ సీనియర్ సభ్యులు గోగినేని రత్నకుమారి ఈ మొత్తాన్ని సమకూర్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి నార్నె జయలక్ష్మి, క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ దందా రమాదేవి, పి.పద్మావతి పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

సీజనల్ వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు తమ నివాస ప్రాంతాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగీ ఎక్కువకాలం నిల్వ ఉన్న నీటిలో పెరిగే దోమలు, క్రిముల ద్వారా ప్రబలుతాయన్నారు. సీజనల్ వ్యాధులు ప్రభలకుండా నగరపాలక సంస్థ మలేరియా విభాగం ఆధ్వర్యంలో 22 శానిటరీ డివిజన్ల వారీగా ప్రత్యేక యాక్షన్‌ప్లాన్ సిద్ధం చేశామన్నారు.మలేరియా విభాగ సిబ్బంది నగరంలోని ప్రతిఇంటిని సర్వేచేసి నీళ్ల ట్యాంక్‌లో, నీటితొట్టెలు, నీరునిల్వ ఉన్న ప్రాంతాల్లో తోక పురుగుల నివారణ మందులను చల్లడం, ఖాళీ స్థలాల్లో ఉన్న నీటిలో గంబుషియా చేపలు, ఆయిల్ బాల్స్ వదులుతారన్నారు. నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం వెహికిల్ మౌంటెడ్, హ్యాండ్ ఆపరేటెడ్ మెషిన్ల ద్వారా ఫాగింగ్ చేస్తున్నారని, ఇప్పటికే నగరంలోని ప్రభుత్వ వసతి గహాలలో దోమల నియంత్రణ కోసం ఇండోర్ రెసిడ్యువల్ స్ప్రే మాలాతియాన్ ఫాగింగ్ పూర్తి చేశారని పేర్కొన్నారు. డెంగీ, మలేరియా కేసులు నమోదైన ప్రాంతాల్లో స్పెషల్ యాక్టివిటీ చేపడుతున్నారన్నారు. ఇళ్ళల్లో పనికిరాని వస్తువుల్లో రోజుల తరబడి నీరు నిల్వచేయకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. నీటిని నిల్వ చేసే పాత్రలు, డ్రమ్ములు, తొట్టుల్లో వారానికి ఒక రోజు నీరు తొలగించి ఎండలో ఆరనివ్వాలన్నారు. ఇళ్లల్లో పనికిరాని వస్తువులను బోర్లించి ఉంచాలని, వర్షం నీరు నిల్వ ఉండకుండా చుసుకోవాలన్నారు. వ్యర్థాలను కాలువల్లో, ఖాళీ స్థలాల్లో వేయకూదని, పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ దోమతెరలను వినియోగించాలన్నారు. ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు పెరగకుండా మెరక చేసుకోవాలని సూచించారు.



ర్యాలీలో పాల్గొన్న సర్పంచ్, అధికారులు, విద్యార్థులు

వెంగళాయపాలెంలో డయేరియాపై అవగాహన

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు రూరల్ మండలంలోని, వెంగళాయ పాలెంలో ఎంపిడిఒ ఎస్.ఆదినారాయణరావు ఆధ్వర్యంలో స్టాప్ డయేరియా కార్యక్రమం నిర్వహించారు. జలజీవన్ ప్రాజెక్ట్ మేనేజర్ పి.కిరణ్‌కుమార్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు చేతుల శుభ్రత, డయేరియాపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించి, కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జలజీవన్ జిల్లా కోఆర్డినేటర్లు తేజ్ సంగీత్, షఫీ, మండల కోఆర్డినేటర్ కె.సురేష్, సర్పంచ్ నల్లపాటి లలితకుమారి, పంచాయతీ కార్యదర్శి యం.ఆంజనేయ ప్రసాద్, సచివాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

డెంగీ నివారణపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి -మంగళగిరి

మంగళగిరి గణపతి నగర్లోని ఇందిరానగర్ యూపీహెచ్సి లో డెంగీ నివారణా ప్రచార మాసోత్సవాలలో భాగంగా బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ అనూష మాట్లాడుతూ డెంగీ జ్వరం దోమల వల్ల వస్తుందన్నారు. వర్షాకాలంలో నీరు నిలిచి దోమలు వృద్ధి చెందుతాయన్నారు. హఠాత్తుగా జ్వరం రావడం, తీవ్రమైన తలనొప్పి, కళ్ళల్లో నొప్పి కలగటం, ఒళ్ళు నొప్పులు, నీరసం, వాంతులు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, చర్మంపై ఎర్రటి దద్దుర్లు, ముక్కు, దంతాల చిగురుల నుండి రక్తం కారుట వంటి లక్షణాలు కనబడితే డెంగీగా అనుమానించి పరీక్షలు చేయించుకోవాలన్నారు.



డెంగీ నివారణపై అవగాహన ర్యాలీలో వైద్యులు, సిబ్బంది

నాలుగు నుండి ఆరు రోజులలో మనిషిలో డెంగీ జ్వర లక్షణాలు కనబడతాయన్నారు. దోమతెరలు, మస్కిటో కాయలు వాడటంతో పాటు నిండుగా దుస్తులు ధరించటం వలన దోమల నుండి రక్షణ పొందవచ్చన్నారు. ఎక్కువగా నీరు తాగడంతో పాటు జంక్ ఫుడ్స్, కూల్ డ్రింక్స్‌లకు దూరంగా ఉండాలన్నారు. డెంగీ లక్షణాలు కనబడితే సమీపంలోని హెల్త్ సెంటర్లలో ప్రభుత్వం అందించే ఉచిత వైద్య సేవలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ అనూష అన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ వెలగపూడి జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కండక్టర్‌కు రవాణా శాఖా మంత్రి అభినందనలు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ఆయన స్టయిలే సపరేటు. వృత్తిలో తనకు సరిసాటి ఎవరూ లేరు. తెనాలి ఆర్టీసీలో ఆయనొక సాధారణ కండక్టర్. కానీ బస్సులో ప్రయాణికులకు ఆయన ఇచ్చే ఆతిథ్యం వేరే లెవెల్ ఉంటుంది. బస్సులోపలికి అడుగుపెడుతున్న ప్రయాణికులకి ఆయన స్వాగతం పలికే తీరు ముందుగా సంతృప్తిని కలుగజేస్తుందని సోషల్ మీడియా ద్వారా తెలుస్తుంది. ప్రయాణికులు పాటించాల్సిన భద్రతలు, తోటి ప్రయాణికులతో మెలిగే విధానం, గమ్యస్థానాలు చేరే ప్రయాణికులకు స్టాప్ వివరాలను ముందుగా వెల్లడించే పద్ధతి ప్రయాణికులను ఆకర్షితులను చేస్తుంది. ఇలాంటి కండక్టర్లు ఉంటే ఆర్టీసీలో మరికాస్త దూరం ప్రయాణం చేయాలన్న ఆలోచన కలుగుతుందని కొందరు ప్రయాణికులు సోషల్ మీడియా ద్వారా తెలియపర్చడం గమనార్హం. వివరాల్లోకి వెళ్తే బుర్రిపాలెం గ్రామానికి చెందిన పరుచూరి సుధాకర రావు తెనాలి ఆర్టీసీ డిపోలో కండక్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు. కండక్టర్ గా తాను నిర్వర్తించాల్సిన బాధ్యతను తూచా తప్పకుండా పాటించడం తన దినసరిలో ఒక భాగం. కొల్లిపరలో విధులు నిర్వహిస్తున్న సుధాకర్‌ను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఫోన్ ద్వారా అభినందనలు తెలియ జేసారు. ప్రయాణికులతో తాను వ్యవహరిస్తున్న తీరు మంత్రికి నచ్చి కండక్టర్‌ను అభినందనలు తెలియజేసారు. ఇప్పుడు అది సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ప్రయాణికులతో సుధాకర్ మెలిగే తీరును గమనిస్తున్న నెటిజన్లు సోషల్ మీడియా ద్వారా పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. మంత్రి ప్రశంసలు పొందిన సుధాకర్ ను డిపొ ట్రాఫిక్ అసిస్టెంట్ మేనేజర్ ఐజె ప్రసాద్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్-2 నందేశ్వరరావు, తోటి ఉద్యోగులు బుధవారం ఆర్టీసీ కార్యాలయంలో సత్కరించారు. ఆర్టిసి కార్యకలాపాలను ఇన్స్టాగ్రామ్ వేదిక ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేస్తూ బస్సుల రాకపోకల వివరాలు, ప్రయాణికులకు ఆర్టిసి కల్పిస్తున్న భద్రత, డిపోలో నిర్వహించే కార్యకలాపాలను లైవ్ ద్వారా సోషల్ మీడియాలో ప్రచారం చేయడం ముదావహమని జిల్లా అధికారులు ప్రశంసించారు సోషల్ మీడియా మాధ్యమాల్లో ప్రచారాన్ని గమనించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి స్వయంగా తనను అభినందించడం ఆనందంగా ఉందని సుధాకర్ పేర్కొన్నారు. ఆర్టిసి విధివిధానాలు, సేవలను ప్రజలకి చేరువయ్యేలా సోషల్ మీడియాలో మరింత ప్రచారం చేయాలని డిపో మేనేజర్ ఎ రాజశేఖర్ కోరారు.


కండక్టర్ సుధాకర్‌ను సత్కరిస్తున్న తెనాలి డిపో అధికారులు



జిజిహెచ్ వద్ద దుకాణాల తొలగింపుపై దృష్టి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ ఆసుపత్రి ప్రహరీ గోడకు ఆనుకుని సాగిస్తున్న అక్రమ వ్యాపారాల సముదయాలను నగరపాలక సంస్థ సిటీ ప్లానర్ తో కల్సి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ పరిశీలించారు. బుధవారం వారిద్దరు దాదాపు గంట సేపు పరిశీలించి అక్కడ నెలకొన్న అపరిశుభ్రత వాతావరణం ను గమనించారు. వ్యాపారాల వద్ద వ్యర్థ పదార్థాలు, మురుగు నీరు ప్రవహిస్తుండటం గమనించారు. మురుగు వాసన తో దుర్గంధపూరితం గా మారింది. దీనివల్ల ఆసుపత్రి కి వచ్చే రోగులు వారి సహాయకులు రోగాల బారిన పడే ప్రమాదం ఉంది. తక్షణ చర్యలు తీసుకోకపోతే ప్రాణంతక ప్రమాదం పొంచి ఉండే ప్రమాదం ఉంది. దుకాణాల్లోని ఆహార పదార్థాలు ఇష్టానుసారంగా వినియోగించడం వల్ల ఎలుకలు పెరిగిపోయి అవి ఆసుపత్రి లో వెళ్లేందుకు మార్గం సుగమం అయ్యే అవకాశాలు ఉన్నాయని వారు గుర్తించారు. ఈ విషయాన్నీ జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ దష్టికి తీసుకుని వెళ్ళతామని డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు.

ఆరోగ్య కేంద్రంలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ప్రత్తిపాడు నియోజకవర్గం కేంద్రం లోని సామాజిక ఆరోగ్య కేంద్రం (సి హెచ్ సి)వైద్యశాలను బుద వరం ప్రత్తిపాడు శాసనసభ్యులు డాక్టర్ బూర్ల రామాంజనేయులు ఆకస్మిక తనిఖీ నిర్వహించరు. ప్రత్తిపాడు శాసనసభ్యులు పలు రిజిష్టర్ లు తనిఖీ చేసి ఆయన మాట్లాడుతూ విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించే వైద్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్యులు ఇంకా వైసీపీ పాలనలో లాగా పని చేద్దామంటే కుదరదు ప్రజలకు కంపల్సరిగా అందుబాటులో ఉండాల్సిందే విధుల్లో అలసత్వం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

మాజీ సీఎం జగన్ ను కలిసిన ఎన్నారై నాగిరెడ్డి

ప్రజాశక్తి - తెనాలి

వైసిపి ఎన్నారై విభాగం నాయకులు, కొల్లిపరకు చెందిన ఎన్నారై బొంతు నాగిరెడ్డి బుధవారం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లి లో కలిశారు. ఎన్నికల ఫలితాలు, అనంతర పరిణామాలపై కొద్దిసేపు చర్చించినట్లు నాగిరెడ్డి తెలిపారు.

తొలగించిన కార్డులు, పించన్లను పునరుద్ధరించాలని ప్రజాదర్బార్‌లో వినతి

ప్రజాశక్తి-తాడేపల్లి

గత ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డులు, పింఛన్లు పునరుద్ధరించి ఆదుకోవాలని ఉండవల్లి తన నివాసంలో మంత్రి నిర్వహిస్తున్న ప్రజా దర్బార్‌లో బుధవారం పెద్దఎత్తున విజ్ఞప్తులు వెల్లువెత్తాయి. ఈ సమస్య మీద వివిధ రాష్ట్రాల నుంచి పెద్దఎత్తున తరలివచ్చి అర్జీలు అందజేస్తు న్నారు. గుడివాడలో గడ్డం గ్యాంగ్ ఆగడాలకు తీవ్రంగా నష్టపోయామని ఆ గ్యాంగ్‌పై కఠిన చర్యలు తీసుకుని న్యాయం చేయాలని ఎం.హరికృష్ణ కోరారు. ఎమ్మెల్యే కొడాలి నాని అండతో స్థానికంగా ఫైబర్ నెట్ వ్యవస్థకు విద్యుత్ సరఫరా కాకుండా ధ్వంసం చేశారని రూ.50 లక్షల మేర నష్టం కలిగించారని ఎపి ఫైబర్ నెట్ లిమిటెడ్ సంస్థలో ఎంఎస్‌ఒగా పని చేసిన హరికృష్ణ అర్జీ అందజేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు ఆర్థిక సాయం అందిం చాలని, ఉద్యోగాలు కల్పించాలని తదితర సమ స్యలు పరిష్కరించాలని లోకేష్‌కు అర్జీలు అంద జేశారు. మంత్రి లోకేష్‌ను జనసేన నాయకులు కాపరౌతు సుందరయ్య దంపతులు కలసి పుష్ప గుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు.

నిరుద్యోగ యువతీ, యువకులకు ఉచిత రెసిడెన్షియల్ ట్రైనింగ్ ప్రోగ్రాం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

నైతికత ఏకాగ్రత జ్ఞానం అనే అంశాలను పునాదులుగా చేసుకుని సామాన్యుడిని శక్తివంతం చేయడమే 'స్టెప్' లక్ష్యమని సంస్థ తెనాలి కన్వీనర్ తన్నీరు శివశంకర్ తెలిపారు. తెలుగు రాష్ట్రాలలో పని చేస్తున్న స్టెప్ ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు, సైకాలజిస్ట్ ప్రత్యూష సుబ్బారావు పర్యవేక్షణలో 21-40 మధ్య వయసుగల నిరుద్యోగులైన యువతీ యువకుల కోసం ఉచిత రెసిడెన్షియల్ ఉచిత శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్లు బుధవారం తెలిపారు. జూలై 12, 13, 14న తుళ్ళూరు నెక్కల్లు గ్రామంలో రమణారావు సావిత్రమ్మ ధ్యాన ఆరోగ్య ఆశ్రమంలో శిబిరం నిర్వహించ ఉన్నట్లు తెలియ జేశారు. ధ్యాన శిబిరంలో మూడు రోజుల పాటు ఆశ్రమంలోనే ఉండవలసి వస్తుందని పేర్కొన్నారు. మూడు రోజులలో ఉచిత భోజన సదుపాయంతో పాటుగా స్త్రీ, పురుషులకు వేరువేరుగా వసతి సదుపాయం కల్పిస్తామని అన్నారు. నిరుద్యోగ యువతీ యువకులు అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని తెలియ చేసారు. మరింత సమాచారానికి 9133174139, 95816 49555, 9848366711 ఫోన్ నంబర్లలలో సంప్రదించాలన్నారు.



హెల్మెట్ పై అవగాహన కల్పిస్తున్న నాగరాజు

హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం

ప్రజాశక్తి - మంగళగిరి

హైకోర్టు వారి ఆదేశాల ప్రకారం మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ నాగరాజ్ ఆధ్వర్యంలో మంగళగిరి కొత్త బస్టాండ్ కూడలి వద్ద బుధవారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ ఎస్సై ఖాదర్ భాష, సీనియర్ న్యాయవాదులు కూరపాటి బాబు అంబేద్కర్ దొడ్డక శ్రీనివాస్, జొన్నాదుల లెనిన్ బాబు, వింజమూరు భారతీదేవి, నెమలికంటి రజని, బొజ్జ కళ్యాణి తదితరులు హెల్మెట్ లేకుండా ప్రయాణాలు చేయడం ప్రమాదమని, హెల్మెట్ వల్ల ప్రయోజనాలను వివరించారు.

ఉచితంగా ఇసుక పంపిణీపై హర్షం

ప్రజాశక్తి-మంగళగిరి



గత ప్రభుత్వం హయాంలో ఇసుక కొరతతో అన్ని వర్గాల ప్రజలు, కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని జనసేన పార్టీ మంగళగిరి నియో జకవర్గ నాయకులు కాపు, బలిజ సంక్షేమ సేన అధ్యక్షుడు తిరుమల శెట్టి కొండలరావు అన్నారు. టిడిపి జనసేన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశ పెట్టడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సందర్భంగా బుధవారం మంగళగిరి పాత బస్టాండ్ సెంటర్లో నిర్వహించిన సంబరాల్లో తిరుమల శెట్టి కొండల రావు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక దొరక్క వైసీపీ ప్రభుత్వ హయాంలో పేద, మధ్య తరగతి వర్గాలతో పాటు 18 రకాలు వృత్తి దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. కార్యక్రమ ంలో నాయకులు అంకం బాబు, గాజుల రామ్మోహన్ రావు, వర్రీ మహేష్, సైదులు, తాపీ మేస్త్రీలు కార్మికులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పొన్నూరు : రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం రూపకల్పన చేయడం పట్ల ప్రజాప్రభుత్వంపై సర్వత్ర హర్షం వ్యక్తమౌతుంది. పొన్నూరు డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ సెంటర్లో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కల్యాణ్, కేంద్రమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు అహ్మద్ ఖాన్, జాగర్లమూడి సుధీర్, బండ్లమూడి బాబురావు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

పవర్ లిఫ్టర్‌కు తులసి ధర్మచరణ్ అభినందన

ప్రజాశక్తి-గుంటూరు

తెనాలి మండలం, కఠేవరం గ్రామానికి చెందిన పవర్ లిఫ్టర్ నాగం జ్ఞానదివ్యను వేదసీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచరణ్ వేద సీడ్స్ కార్యాలయంలో అభినందించారు. జూన్6 నుండి 9వ తేదీ వరకు రాజస్థాన్‌లో జరిగిన 13వ నేషనల్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్‌లో 84 కిలోల సబ్‌జూనియర్ విభాగంలో జ్ఞానదివ్య పాల్గొని గోల్డ్‌మెడల్ సాధించిన సందర్భంగా ధర్మచరణ్ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తులసి ధర్మచరణ్ మాట్లాడుతూ తెలుగు క్రీడాకారులకు ప్రభుత్వం తగిన ప్రోత్సాహం అందచేయాల్సిన అవసరం ఉందని, మహిళా క్రీడాకారులు చాలా అరుదుగా క్రీడల్లో రాణిస్తున్నారని, దేశీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న పవర్ లిఫ్టర్ నాగం జ్ఞాన దివ్య లాంటి వారి వెన్నంటే ఉండి మరింత ఉత్తమ ఫలితాలు సాధించేలా తోడ్పాటును అందించాలన్నారు. కార్యక్రమంలో జ్ఞానదివ్య తండ్రి నాగం వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.


జ్ఞానదివ్యకు లెథర్ బ్యాగ్ అందచేస్తున్న ధర్మచరణ్



ప్రిన్సిపాల్‌ను అభినందిస్తున్న అధ్యాపకులు

సెయింట్ ఆన్స్‌లో నాక్-ఎ గ్రేడ్ అభినందన సభ

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక గోరంట్లలోని సెయింట్ ఆన్స్ మహిళా కళాశాలకు నాక్-ఎ గ్రేడ్ వచ్చిన సందర్భంగా కళాశాలలో అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంటూరు జిల్లా బిషప్ రెవరెండ్ డాక్టర్ భాగ్యయ్య, ప్రొవిన్షియల్ సుపీరియర్ రెవరెండ్ డాక్టర్ సిస్టర్ పాల్‌ట్రీజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు కళాశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ రెవరెండ్ డాక్టర్ సిస్టర్ ఫాతిమారాణి.పిను అభినందించి, సత్కరించారు. కార్యక్రమంలో జెకెసి కాలేజి ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, ప్రొఫెసర్ బాలనరేంద్రప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోగుల సహాయకులకు మరో షెడ్డు నిర్మాణం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ ఆసుపత్రిలో ల్యాబ్ పరీక్ష ఫలితాల కోసం రోగులు వారి సహాయకులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి ఒకే చోట ల్యాబ్ పరీక్ష ఫలితాలను అందించేందుకు రేకుల షెడ్డును నిర్మిస్తున్నట్లు సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. బుధవారం పాత ఓపి బ్లాక్ వద్ద రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న రేకుల షెడ్డు కు భూమి పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ల్యాబ్ పరీక్షల ఫలితాల కోసం రోగుల సహాయకులు వేర్వేరు ప్రాంతాల్లో కూర్చుంటున్నారని ఆయన చెప్పారు. దానివల్ల రోగులు వారి సహాయకులు అనేక అవస్థలు పడుతున్నట్లు తన దష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. ఒకేచోట ల్యాబ్ పరీక్ష ఫలితాలు రోగుల సహాయకులు వెంటనే అందించాలన్న సంకల్పంతో పాత ఓపి వద్ద వీటి నిర్మాణం చేస్తే బాగుటుందని వైద్యులు, వైద్య సిబ్బంది సూచనల మేరకు రేకుల షెడ్డును ఏర్పాటు చేస్తున్నామని ఆయన చెప్పారు. ఈ నిర్మాణం పూర్తి చేసిన తర్వాత ప్రజాప్రతినిధుల తో ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు అయన తెలిపారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో రూ. 18 లక్షలతో 11 ఓపి కేంద్రాలను రోగుల కోసం అందుబాటులో తీసుకుని వచ్చామని ఆయన చెప్పారు. దీనివల్ల రోగులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చల్లని వాతావరణం లో ఓపి స్లిప్పులను తీసుకుంటున్నారని అయన గుర్తు చేశారు. అదేవిధంగా కొత్తగా ఏర్పాటు చేయనున్న రేకుల షెడ్డు ను పూర్తి చేస్తే రోగుల సహాయకులు ఒకేచోట ల్యాబ్ పరీక్ష ఫలితాలను పొందేందుకు అవకాశం ఉంటుందని అయన తెలిపారు. సివిల్ సర్జన్ ఆర్ ఎం ఓ డాక్టర్ సతీష్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ గంగమ్మ పాల్గొన్నారు.


నిర్మాణపనులను పరిశీలిస్తున్న సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్

పాఠశాలల్లో సమస్యలపై ఎస్ఎఫ్ఐ సర్వే

ప్రజాశక్తి-గుంటూరు :గుంటూరు నగరంలోని చేబ్రోలు మహాలక్ష్మి పుల్లయ్య మున్సిపల్ హైస్కూల్‌లో సమస్యలను తెలుసుకునేందుకు ఎస్ఎఫ్ఐ నాయకులు బుధవారం సర్వే నిర్వహించారు. అదే సమయంలో పాఠశాలకు తనిఖీకి వచ్చిన సమగ్ర శిక్ష ఎపిసి జి.విజయలక్ష్మికి నాయకులు సమస్యలు వివరించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు షేక్.సమీర్, జిల్లా గర్ల్స్ కన్వీనర్ సుచరిత ఎపిసితో మాట్లాడుతూ మున్సిపల్, ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యలు, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కొన్ని పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు పూర్తిస్థాయిలో అందలేదని, మరుగుదొడ్లు సరిపడా లేవని, ఉన్న మరుగుదొడ్లు కూడా శుభ్రంగా లేవని తెలిపారు. స్టూడెంట్ కిట్లు, బెల్టులు, బూట్లు బ్యాగులు అందరికీ ఇవ్వాలని కోరారు.ఖాళీ టీచర్ పోస్టులు భర్తీ చేయాలన్నారు. ఎక్కువ మంది విద్యార్థులు ఉన్న పాఠశాలల్లో ఆటస్థలాలు, ఆట వస్తువులు కేటాయించాలని, కొన్ని సబ్జెక్టులకు ఒక్క టీచర్ మాత్రమే ఉన్నారని, అన్ని సబ్జెక్టులకూ టీచర్లను నియమించాలని కోరారు. పాఠశాలల్లో నీటి సమస్య ఎక్కువగా ఉందని, నీళ్ల శుభ్రంగా లేకపోవడం వల్ల విద్యార్థులు బయటకు వెళ్లి నీటిని కూడా కొనుక్కొని తాగాల్సి వస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కన్వీనర్ సుచరిత, జిల్లా నాయకుల యశ్వంత్, సిటీ గర్ల్స్ కన్వీనర్ ఆరిఫా తదితరులు పాల్గొన్నారు.



సమస్యలు తెలుసు కుంటున్న నాయకులు

పర్యాటక రంగంపై కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి-గుంటూరు

అటవీశాఖ, జిల్లా క్రీడాభివృద్ధిశాఖ , ఏపిటూరిజం, సాంస్కృతిక శాఖలలో జరుగుతున్న అభివృద్ధి పనులపై అధికారులతో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో సమీక్ష నిర్వహించారు. పర్యాటక, సాంస్కృతిక శాఖపై సమీక్షిస్తూ శిల్పారామంకు కేటాయించిన మిగిలిన స్థలంలో అభివృద్ధి పనులు చేపట్టాలని, కల్చర్ డిపార్ట్మెంట్ వారు చేపట్టిన గుర్రం జాషువా కళా ప్రాంగణం నిర్మాణ పనులు పూర్తి అయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. స్థానిక లక్ష్మీపురంలో వున్న పద్మవిభూషణ్ డాక్టర్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ నృత్య, సంగీత కళాశాల శాశ్వత భవనమునకు అవసరమైన నిధులు, స్థల సేకరణ చేపట్టాలని సూచించారు. ఉండవల్లి గుహల వద్ద పార్కింగ్, వసతి ఏర్పాటు చేయాలని, ఉప్పలపాడు పక్షుల కేంద్రంలో మరిన్ని సౌకర్యాలు పెంపొందించే దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. మంగళగిరి, పేరేచర్ల లోని నగర వనాలను టూరిస్ట్ ప్రాంతంగా మరింత వినూత్నంగా అభివృద్ధి చేసేందుకు ఉన్న అవకాశాలపై ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. ఇందుకు సిఎస్ఆర్ ఫండ్‌తో గానీ, ప్రభుత్వ స్కీమ్ నిధుల నుండి గానీ అభివృద్ధి పనులు చేపట్టేందుకు అవకాశం వుంటుందన్నారు. జిల్లా క్రీడాభివద్ధి శాఖపై సమీక్షిస్తున్న సందర్భంలో డిఎస్డిఓ నరసింహారెడ్డి మాట్లాడుతూ బి.ఆర్.స్టేడియంను ఖేలో ఇండియా పథకం క్రింద అభివృద్ధి చేసేందుకు అవకాశాలు వున్నట్లు తెలిపారు. అందుకు గాను వారి శాఖ ఉన్నత అధికారులతో మాట్లాడి డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్‌ను తయారు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. సమీక్షలో డిఎఫ్ఓ మహబూబ్ బాష , డిఎస్డిఒ పి. నరసింహా రెడ్డి, జిల్లా టూరిజం అధికారి నాయుడమ్మ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్



నేషనల్ ఒలింపియాడ్‌లో నెహ్రూనికేతన్ కు ర్యాంకులు

ప్రజాశక్తి - తెనాలి

జాతీయస్థాయి ఒలింపియాడ్‌లో స్థానిక బోస్ రోడ్డులోని నెహ్రూ నికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ర్యాంకులు సాధించారు. మేనేజింగ్ డైరెక్టర్ మల్లికాంత దాసరి బుధవారం వెల్లడించిన వివరాల ప్రకారం గణితంలో కె తరుణి, చిత్రలేఖనంలో ఏ తారక రామ్, రాష్ట్రస్థాయిలో నాలుగో ర్యాంకు, కంప్యూటర్ విభాగంలో ఎం శివ వశిష్ట ఏడో ర్యాంకు సాధించగా, పి మోహన కష్ణ, పి హర్షిత, ఏవి చైత్రబాను, డి శ్రీనివాస్, జి లోహిత వివిధ స్థాయిలలో సత్తా చాటగా, మొత్తం 28 బంగారు, 8 రజిత, 8 కాంస్య పతకాలు సాధించినట్లు చెప్పారు.

ఓల్డేజ్ హోమ్‌కు చలపతి విద్యార్థులు నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి-గుంటూరు : లాంలోని చలపతి ఇంజినీరింగ్ కాలేజిలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో గల సిఎస్ఈ టెక్‌వింగ్స్ అసోసియేషన్ విద్యార్థులు గుంటూరులోని పట్టాభిపురంలో గల అనురాగ్ ఓల్డేజ్ హెూమ్‌లో గల అనాధ వృద్ధులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యం.చంద్రశేఖర్ మాట్లాడుతూ కళాశాలలోని టెక్‌వింగ్స్ విద్యార్థులు అనాధ వృద్ధులకు మూడు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులైన బియ్యం, నూనె, కందిపప్పు, శనగ విత్తనాలు మొదలైన నిత్యావసర సరుకులు పంపిణీ చేయటం అభినందనీయం అన్నారు. తమ విద్యార్థులు ఇలాంటి సేవా కార్యక్రమాలలో ఎప్పుడూ ముందు ఉంటారన్నారు. సిఎస్ఇ విభాగాధిపతి డాక్టర్ ఎ.బాలాజీ విద్యార్థులను అభినందించారు.



నిత్యావసరాలు అందజేస్తున్న విద్యార్థులు



ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2024

ఎంట్రీలకు ఆహ్వానం

ప్రియమైన మిత్రులారా!



ప్రజాశక్తి దిన పత్రిక వ్యవస్థాపక సంపాదకులు మోటూరు హనుమంతరావు స్మృత్యర్థం పాత్రికేయ రంగంలో ఉత్తమ కృషి చేసిన జర్నలిస్టులను సత్కరించేందుకు ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డును నెలకొల్పి రెండు దశాబ్దాలు దాటింది. కోవిడ్ కాలం మినహా ప్రతి యేటా క్రమం తప్పకుండా ఈ పురస్కారాన్ని ప్రజాశక్తి సాహితీ సంస్థ అందజేస్తూ వస్తున్నది. 2024 సంవత్సరానికి ఉత్తమ జర్నలిస్టు అవార్డు కోసం ఎంట్రీలను ఆహ్వానిస్తున్నది. సీనియర్ పాత్రికేయులు తెలకపల్లి రవి అధ్యక్షతన నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం విభాగం అధిపతి ప్రొఫెసర్ జి అనిత, సీనియర్ జర్నలిస్టు నల్లి ధర్మారావుతో కూడిన త్రిసభ్య కమిటీ ఈ ఏడాది అవార్డు కోసం ఏదేని అంశంపై మానవాసక్తికర వార్తా కథనాలను ఎంట్రీలుగా ఆహ్వానించాలని నిర్ణయించింది. 2023 మే 1నుంచి 2024 జూన్ 18వ తేదీ వరకు తెలుగు దిన పత్రికల్లో ప్రచురితమైన మానవాసక్తికర కథనాలను మాత్రమే పంపాలి. ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన జర్నలిస్టులు ఎంట్రీలు పంపవచ్చు. ఎంట్రీతోపాటు ఇది నా సొంత రచన, ఎవరినీ అనుకరించినది కాదు అని స్వీయ ధ్రువీకరణ పత్రం జతచేసి పంపాలి. ఒక వ్యక్తి రెండు కథనాలకు మించి పంపకూడదు. తమ దృష్టికి వచ్చిన ఇతరుల కథనాలను ఎవరైనా సూచించవచ్చు కూడా. ప్రజాశక్తి సంస్థ జర్నలిస్టులు ఈ విభాగంలో పంపనవసరం లేదు. ఎంట్రీలు 2024 జులై 18 నాటికల్లా మాకు అందేట్లు చూడాలి. కవర్‌పై 'ఎం హెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2024 కోసం' అని స్పష్టంగా పేర్కొనాలి. ఇ-మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు. అవార్డు విజేతకు 2024 ఆగస్టులో జరిగే ఎంహెచ్ స్మారకోపన్యాస సభలో జ్ఞాపిక, రూ.10 వేలు నగదు ఇచ్చి సముచిత రీతిలో సత్కరించడం జరుగుతుంది.

ఎంట్రీలు పంపాల్సిన చిరునామా

ప్రజాశక్తి సాహితీ సంస్థ,
ప్రజాశక్తి భవనం, అమరారెడ్డి కాలనీ,
తాడేపల్లి, గుంటూరు జిల్లా,
పిన్‌కోడ్-522501, ఇ మెయిల్
అడ్రస్: psmhaward@gmail.com

కార్యదర్శి
(ఎంవిఎస్ శర్మ)
ప్రజాశక్తి సాహితీ సంస్థ